# నవతరం
నేటితరం కోసం...

హైదరాబాద్ | మంగళవారం, జనవరి 6, 2026 | సంపుటి:11 | సంచిక : 257 | పేజీలు: 8 | వెల : రూ.5




**టారిఫ్‌లతో రూ.49.8 లక్షల కోట్లు ఆర్జించాం: ట్రంప్ ప్రకటన**

టారిఫ్‌ల ద్వారా 600 బిలియన్ డాలర్ల ఆదాయం వచ్చిందన్న ట్రంప్

# చివరి ప్రసంగమంటూ బీఆర్ఎస్‌పై బాంబ్ పేల్చిన కవిత

**శాసనమండలిలో ఇదే తన చివరి ప్రసంగం అంటూ మాట్లాడిన ఎమ్మెల్సీ కవిత సంచలన కామెంట్స్**

**ఒక వ్యక్తిగా బయటకు వెళ్తున్నానని,బలమైన శక్తిగా మళ్లీ చట్ట సభల్లోకి వస్తానంటూ కవిత శపథం**

**తన రాజీనామాను ఆమోదించాలంటూ మండలి చైర్మన్‌కు కవిత విజ్ఞప్తి**

నవతరం అశ్వారావుపేట : తెలంగాణ శాసనమండలి సమావేశాలకు కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ఆమె.. ఇదే తన చివరి ప్రసంగం అంటూ కన్నీరు పెట్టుకున్నారు. ఇదే సమయంలో తన రాజకీయ భవిష్యత్‌పై, తాను ఎదుర్కొన్న పరిస్థితులపై, బీఆర్ఎస్ పార్టీపై హాట్ కామెంట్స్ చేశారు.బీఆర్ఎస్ పార్టీపై ఊహించని రీతిలో విరుచుకుపడ్డారు కవిత. తన కింద నాయకులు చేస్తోన్న దురాగతాలను కేసీఆర్ గమనించడం లేదన్నారు. టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్‌గా మార్చటాన్ని తాను అంగీకరించలేదన్నారు కవిత. తెలంగాణలో ఏం సాధించిందని.. బీఆర్ఎస్ జాతీయ రాజకీయాలకు వెళ్లిందంటూ తీవ్ర వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు కవిత. బీజేపీ తనను జైలుకు పంపితే.. బీఆర్ఎస్ నాయకులు తనకు అండగా నిలవలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒంటరిగా మూడేళ్లు ఈడీతో తాను పోరాటం చేశానన్నారు.పార్టీ అధినేత కేసీఆర్‌ను విమర్శిస్తే పెద్ద నాయకులు ఎందుకు మాట్లాడటం లేదంటూ కవిత సూటిగా ప్రశ్నించారు. కేసీఆర్‌ను కాపాడుకోలేని పార్టీ ఉంటే ఎంత? పోతే ఎంత? అని అన్నారు. హరీష్ రావు అవినీతి పరుడంటూ కవిత ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ పార్టీ రాజ్యాంగం పెద్ద జోక్ అని సెటైర్లు వేశారు. పార్టీ నడిపే పద్ధతి ఇది కాదని.. నైతికత లేని పార్టీ బీఆర్ఎస్ అంటూ శాసనమండలి సాక్షిగా దుమ్మెత్తిపోశారు. కనీసం సంజాయిషీ కూడా అడగకుండా తనను సస్పెండ్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు కవిత. ঃనా ఇద్దరి కొడుకుల మీద ఒట్టు వేసి చెప్తోన్న.. బీఆర్ఎస్‌తో నాది ఆస్తుల పంచాయితీ కాదు.. ఆత్మగౌరవ పంచాయితీః అని కవిత స్పష్టం చేశారు.

**కవిత ఇంకా ఏమన్నారంటే..**

ঃప్రశ్నిస్తే.. బీఆర్ఎస్ పార్టీలోని కొందరు నాపై కక్ష కట్టారు. బీఆర్ఎస్



పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం లేదు. పదవుల కోసం బీఆర్ఎస్ పార్టీలోకి పోలేదు. పార్టీలో.. ప్రభుత్వంలో అవినీతిని ప్రశ్నించాను. సిద్దిపేట, సిరిసిల్లలో కట్టిన కలెక్టరేట్లు ఒక్క వర్షానికే మునిగిపోయాయి. ఉద్యమకారులకు ఆర్థికసాయం చేద్దామంటే నా మాట వినలేదు. ఇసుక దందాల కోసమే నేరెళ్ళ దురాగతం జరిగింది. తెలంగాణ వచ్చాక కూడా బోధన్ షుగర్ ఫ్యాక్టరీ తెరవకపోవటం అవమానకరం. సొంత సంస్థ జాగృతి ద్వారా తెలంగాణ ఉద్యమంలో పనిచేసి గుర్తింపు సంపాదించుకున్నాను. బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్‌లో విలీనం కావాల్సిన పరిస్థితి ఉంది. ఉద్యమకారులు మాటలు కేసీఆర్‌కు చేరనివ్వటం లేదు. నిజామాబాద్ ఎంపీ టికెట్ కోసం బీఆర్ఎస్‌ను అడుక్కోలేదు. ఉద్యమంలో పార్టీలకు అతీతంగా కష్టపడ్డాను. తెలంగాణ జాగృతి సంస్థతో రాజకీయాల్లోకి వచ్చాను. బతుకమ్మ పండుగను ముందుకు తీస్తుళ్ళాను. సెప్టెంబర్ 3న చైర్మన్ ఫార్మాట్‌లో రాజీనామా చేశాను. నీళ్ళ విషంలో గత పాలకులు చేసిన తప్పుః అంటూ సంచలన కామెంట్స్ చేశారు కవిత.


# జల వివాదాలను సామరస్యంతో పరిష్కరించుకుందాం

**: ఏపీ సీఎం చంద్రబాబు**

**తెలుగు రాష్ట్రాల మధ్య సహకారం అవసరమన్న చంద్రబాబు**

**కృష్ణా-గోదావరి నదుల అనుసంధానం చేసి తీరతామని స్పష్టీకరణ**

**తెలంగాణ సుప్రీంకోర్టుకు ది వెళ్లినవేళ సీఎం కీలక వ్యాఖ్యలు**



ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య ఉన్న నదీ జలాల పంపకాల వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకుందామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సహకారం అవసరమని, ఐక్యంగా ఉంటేనే దేశంలో అగ్రస్థానానికి చేరుకోగలమని ఆయన అన్నారు. సోమవారం గుంటూరులో జరిగిన మూడో ప్రపంచ తెలుగు మహాసభల్లో ఆయన ప్రసంగించారు. పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టును ఆపాలంటూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో చంద్రబాబు వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ప్రతి ఏటా 3,000 టీఎంసీల గోదావరి జలాలు సముద్రంలో వృథగా కలుస్తున్నాయని,

(మిగతా 2వ పేజీలో)

# సామరస్యంగా పరిష్కరించుకోండి

**ఏపీ-తెలంగాణ మధ్య గోదావరి జలాల వివాదంపై సుప్రీంకోర్టు హితవు**

**న్యాయపోరాటాలకన్నా పరస్పర చర్చలే శ్రేయస్కరమన్న ధర్మాసనం**

**మధ్యవర్తిత్వం సహా మూడు ప్రత్యామ్నాయ మార్గాల ప్రతిపాదన**

**పోలవరంఉనల్లమల సాగర్‌పై తెలంగాణ గట్టిపట్టు**

**అనుమతులు లేకుండా ముందుకెళ్లిందంటూ ఆరోపణలు**

**భవిష్యత్తులో ప్రాజెక్టు ఆగితే ప్రజాధనం వృథ : సీజేఐ వ్యాఖ్య**

**తదుపరి విచారణ ఈ నెల 12కి వాయిదా**



న్యూఢిల్లీ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య గోదావరి నదీజలాల పంపిణీ విషయంలో తలెత్తిన వివాదం మరోసారి జాతీయ స్థాయిలో చర్చకు దారితీసింది. ఈ అంశాన్ని న్యాయస్థానాల మెట్లెక్కిస్తూ సంవత్సరాల పాటు లాగడం కంటే పరస్పర అవగాహనతో, చర్చల ద్వారా పరిష్కరించుకోవడమే ఉత్తమమని సుప్రీంకోర్టు స్పష్టంగా సూచించింది. ఇరు రాష్ట్రాల మధ్య నెలకొన్న ఈ సున్నితమైన వివాదంపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విస్తృతంగా విచారణ జరిపి, సమస్యకు శాంతియుత ముగింపు సాధించే దిశగా మార్గదర్శక వ్యాఖ్యలు చేసింది. పోలవరం ప్రాజెక్టుతో అనుసంధానంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన 'పోలవరంఉనల్లమల సాగర్ణ ఎత్తిపోతల పథకం నిబంధనలకు విరుద్ధమని తెలంగాణ ప్రభుత్వం ఆరోపిస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. గోదావరి ట్రిబ్యునల్ నిర్ణయాల ప్రకారం తమకు కేటాయించిన జలాలపై ఈ ప్రాజెక్టు ప్రభావం చూపుతుందని, వరద జలాల పేరుతో తమ వాటా నీటిని మళ్లించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలంగాణ వాదించింది. ఈ మేరకు తక్షణమే జోక్యం చేసుకుని ప్రాజెక్టు సంబంధిత ప్రక్రియలను నిలిపివేయాలని కోర్టును కోరింది. తెలంగాణ తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాదులు, కేంద్ర జల సంఘం నుంచి అవసరమైన అనుమతులు పొందకుండానే ఏపీ ప్రభుత్వం ముందడుగు వేసిందని పేర్కొన్నారు. సమగ్ర ప్రాజెక్టు నివేదిక ఆమోదం పొందకముందే టెండర్ల ప్రక్రియ చేపట్టడం ద్వారా నిబంధనలను ఉల్లంఘించిందని ఆరోపించారు. ఇలాంటి చర్యలు కొనసాగితే రాష్ట్రానికి కేటాయించిన గోదావరి జలాలపై తీవ్రమైన ప్రభావం పడుతుందని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దీనికి ప్రతిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తమ వాదనను బలంగా వినిపించింది. ప్రస్తుతం ప్రాజెక్టు నిర్మాణ దశకు చేరుకోలేదని, కేవలం ప్రీఉఫీజిబిలిటీ నివేదికలు, డీపీఆర్ తయారీ కోసం సర్వేలు, ప్రణాళికా చర్యలు మాత్రమే కొనసాగుతున్నాయని స్పష్టం చేసింది. గోదావరి నుంచి సముద్రంలో వృథగా కలిసిపోతున్న నీటిని కరువు ప్రాంతాలకు తరలించాలన్నదే తమ ఉద్దేశమని, ఇది పూర్తిగా రాష్ట్ర అంతర్గత అవసరాల కోసం చేపడుతున్న చర్య అని ఏపీ తరఫు న్యాయవాదులు వివరించారు. వాదనలు సాగుతున్న

(మిగతా 2వ పేజీలో)



**సమాజ మార్పుకు దారిచూపిన**

# పూలే దంపతులు

**నేటి యువతకు మార్గదర్శకంగా నిలిచే జీవిత గాథ: సీఎం రేవంత్**

**కుల సంకెళ్లను విరిచిన పోరాటానికి తెరపై ప్రతిరూపం**

**మహిళా విద్య కోసం త్యాగాలను చూపించిన చిత్రం**

**మంత్రివర్గ సభ్యులతో కలిసి సినిమా వీక్షించిన సీఎం**

**సామాన్య ప్రయాణం.. ఆర్టీసీ బస్సులో థియేటర్‌కు వెళ్లిన నేతలు**

హైదరాబాద్, జనవరి 5 : సామాజిక చైతన్యాన్ని పెంపొందించే కథలతో తెరకెక్కే చిత్రాలు యువతలో ఆలోచనా విధానాన్ని మార్చగలవని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. సామాజిక సంస్కరణల కోసం జీవితాంతం పోరాడిన మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రీబాయి పూలే జీవిత కథ ఆధారంగా రూపొందిన 'పూలే' చిత్రాన్ని సీఎం తన మంత్రివర్గ సహచరులు, శాసనసభ్యులు, మండలి సభ్యులతో కలిసి సోమవారం వీక్షించారు. సినిమా అనంతరం మాట్లాడిన ముఖ్యమంత్రి, కుల వివక్షను ప్రశ్నిస్తూ పూలే దంపతులు సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. మహిళలకు విద్య అందించాలనే సంకల్పంతో వారు ఎదుర్కొన్న అవమానాలు, అడ్డంకులు ఈ చిత్రంలో స్పష్టంగా ప్రతిబింబించాయని చెప్పారు. సమాజంలో మార్పు తీసుకురావాలంటే ఎంతటి ధైర్యం, నిబద్ధత అవసరమో ఈ సినిమా చాటి చెప్పిందని పేర్కొన్నారు. ఇటువంటి కథలు నేటి తరానికి ఆలోచనాత్మక శక్తిని అందిస్తాయని సీఎం అభిప్రాయపడ్డారు. శాసనసభ సమావేశాలు ముగిసిన తర్వాత ముఖ్యమంత్రి తన సహచర మంత్రులతో కలిసి సాధారణ ప్రయాణికుడిలా

(మిగతా 2వ పేజీలో)

# పచ్చని భూమిలో అగ్నికణాలు

**కోనసీమలో మరోసారి చెలరేగిన భూగర్భ అగ్నిప్రమాదం**

**వంద అడుగుల ఎత్తుకు ఎగసిన జ్వాలలు, దద్దరిల్లిన గ్రామాలు**

**డ్రిల్లింగ్ రిగ్ వద్ద అకస్మాత్తుగా వెలువడిన వాయు విస్ఫోటనం**


**భయంతో ఇళ్లను వదిలి పారిపోయిన ప్రజలు**

**కొబ్బరి తోటలు, సాగు భూములు కాలి భస్మం**

**జనావాసాలకు దూరంగా ఉండటంతో తప్పిన ప్రాణనష్టం**

**రెండు గ్రామాల ప్రజలను తరలించిన అధికారులు**

**బావిని పూర్తిగా మూసివేసే అవకాశంపై ఓఎన్జీసీ సంకేతాలు**



మలికిపురం : పచ్చదనానికి పెట్టిందిపేరు అయిన కోనసీమ మరోసారి ఉలిక్కిపడింది. భూగర్భంలో దాగి ఉన్న అగ్ని ఒక్కసారిగా బయటకు ఉప్పొంగి, ప్రశాంతంగా ఉన్న గ్రామీణ జీవనాన్ని భయానక దృశ్యంగా మార్చింది. చమురు, సహజవాయు అన్వేషణలో భాగంగా జరుగుతున్న డ్రిల్లింగ్ సమయంలో అకస్మాత్తుగా గ్యాస్ లీక్ కావడంతో ఒక్కసారిగా భారీ మంటలు ఎగిసిపడ్డాయి. అధిక పీడనంతో వెలువడిన వాయువు కారణంగా జ్వాలలు వంద అడుగుల ఎత్తుకు చేరి, చుట్టుపక్కల ప్రాంతాలను దహనం చేశాయి. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని మలికిపురం మండలం పరిధిలో ఉన్న ఇరుసుమండ సమీపంలోని 'మోరి ఫీల్డ్ఉ5' ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. సోమవారం మధ్యాహ్నం మొదలైన ఈ విస్ఫోటనం తీవ్రత క్రమంగా పెరిగింది. మొదట స్వల్పంగా వాయువు బయటకు రావడంతో ఆందోళన మొదలైనా, అరగంట వ్యవధిలోనే పెద్ద శబ్దంతో మంటలు విస్తరించాయి. దాదాపు 25 మీటర్ల పరిధిలో అగ్నికీలలు విరుచుకుపడి, ఆ ప్రాంతాన్ని దగ్ధం చేశాయి. గతంలో పాశర్లపూడి ప్రాంతంలో జరిగిన బ్లోఅవుట్‌ను ఈ దృశ్యాలు మళ్లీ గుర్తు చేశాయి. ఘటన చోటుచేసుకున్న వెంటనే సమీప గ్రామాల ప్రజల్లో తీవ్ర భయాందోళన నెలకొంది. ఇళ్లకు తాళాలు వేసి, పిల్లలుఉపెద్దలతో కలిసి ప్రాణాలు దక్కించుకునేందుకు పరుగులు తీశారు. పశువులను కూడా వదిలేసి

(మిగతా 2వ పేజీలో)

# పచ్చని భూమిలో అగ్నికణాలు

సురక్షత ప్రాంతాల వైపు తరలిపోయారు. పరిస్థితి తీవ్రతను గుర్తించిన జిల్లా యంత్రాంగం హుటాహుటిన స్పందించింది. అధికార యంత్రాంగం, అగ్నిమాపక సిబ్బంది, రెవెన్యూ బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించాయి. ఈ ప్రాంతంలో గతంలో, 1993లో, ఓఎన్జీసీ సంస్థ డ్రిల్లింగ్ చేపట్టి అనంతరం బావిని మూసివేసింది. ఆ తర్వాత 2024లో ఈ బావిని డీప్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు సబ్‌లీజుకు అప్పగించారు. ఇటీవల మళ్లీ ఈ బావిలో లోతుగా డ్రిల్లింగ్ చేయడానికి ప్రయత్నించగా, సుమారు 2.7 కిలోమీటర్ల లోతులో ఉన్న వాయు, చమురు నిల్వలపై ఒత్తిడి ఒక్కసారిగా విడుదలై ఈ విపత్తుకు దారితీసినట్లు అధికారులు భావిస్తున్నారు. మొదట గ్యాస్ లీక్ అయినప్పటికీ, కొద్దిసేపటికి మరో విస్ఫోటనం సంభవించి పరిస్థితి మరింత విషమంగా మారింది. భూగర్భ పొరల్లో భారీగా చమురు, సహజవాయు నిల్వలు ఉన్నట్లు ప్రాథమిక అంచనాలు సూచిస్తున్నాయి. దాదాపు 30 నుంచి 40 మిలియన్ టన్నుల వరకు వాయు, చమురు నిక్షపాలు ఉండవచ్చని నిపుణులు భావిస్తున్నారు. ఈ కారణంగానే ప్రస్తుతం మంటలను పూర్తిగా అదుపు చేయడం కష్టసాధ్యంగా మారింది. పైపులైన్ వ్యవస్థ పూర్తిగా కూలిపోయినా లేదా మొత్తం గ్యాస్ రిజర్వాయర్‌లో పీడనం తగ్గినా తప్ప మంటలు ఆగే అవకాశం లేదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మంటల తీవ్రతతో డ్రిల్లింగ్ సైట్‌లో ఉన్న రిగ్ పరికరాలు, వాహనాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. సమీపంలోని కొబ్బరి చెట్లు, సాగు భూములు కాలి బూడిదయ్యాయి. మంటలను నియంత్రించేందుకు సమీపంలోని ప్రధాన కాల్వ నుంచి భారీగా నీటిని పంపించే ప్రయత్నాలు అధికారులు చేపట్టారు. వివిధ ప్రాంతాల నుంచి అగ్నిమాపక శకటాలు, వాటర్ ట్యాంకులు సంఘటన స్థలానికి చేరుకున్నాయి. ఈ ఘటనపై స్పందించిన జిల్లా కలెక్టర్ మహేశ్‌కుమార్, మరో 24 గంటల్లో పరిస్థితిపై స్పష్టత వచ్చే అవకాశముందని తెలిపారు. భద్రతా కారణాల దృష్ట్యా ఒక కిలోమీటర్ పరిధిలోని ఇరుసుమండ గ్రామంతో పాటు సరిహద్దు ప్రాంతాల ప్రజలను ఖాళీ చేయించినట్లు చెప్పారు. లక్కవరం, గుబ్బలపాలెం ప్రాంతాల్లో తాత్కాలిక పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి వందల మందికి ఆశ్రయం కల్పించారు. విద్యుత్ సరఫరాను కూడా ముందు జాగ్రత్తగా నిలిపివేశారు. ఓఎన్జీసీ సంస్థ ఈ ఘటనపై ప్రకటన విడుదల చేస్తూ, పరిస్థితిని నియంత్రించేందుకు అన్ని చర్యలు చేపట్టినట్లు



తెలిపింది. అవసరమైతే ఈ బావిని పూర్తిగా మూసివేసే నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది. సంక్షభ నిర్వహణ బృందాలను రంగంలోకి దించి, అంతర్జాతీయ నిపుణుల సలహాలు తీసుకుంటున్నట్లు వెల్లడించింది. ప్రజల భద్రతే అత్యంత ప్రాధాన్యత అని, పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షస్తున్నామని సంస్థ పేర్కొంది. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఆరా తీశారు. మంత్రులు, అధికారులతో మాట్లాడి మంటలను అదుపులోకి తెచ్చేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోనసీమలో చోటుచేసుకున్న ఈ అగ్నిప్రమాదం, సహజ వనరుల అన్వేషణలో భద్రతా ప్రమాణాలపై మరోసారి గంభీర చర్చకు దారి తీస్తోంది.

# పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టును ఎట్టిపరిస్థితుల్లోనూ అంగీకరించం: మంత్రి ఉత్తమ్

**పోలవరం-నల్లమల లింక్ ప్రాజెక్టును అడ్డుకుంటామన్న మంత్రి ఉత్తమ్**

**ఇది ట్రైబ్యునల్ అవార్డుకు, నిబంధనలకు విరుద్ధమని స్పష్టీకరణ**

**ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేస్తున్నామన్న ప్రభుత్వం**

**సీడబ్ల్యూసీ లేఖపై బీఆర్ఎస్ ఆరోపణలను తోసిపుచ్చిన మంత్రి**

**రాయలసీమ లిఫ్ట్ పనులను ఆపింది తామేనని వెల్లడి**





ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టాలని భావిస్తున్న పోలవరం–నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కరాఖండిగా చెప్పారు. ఈ ప్రాజెక్టును కచ్చితంగా అడ్డుకుని తీరుతామని ఆయన స్పష్టం చేశారు. సోమవారం ఆయన విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ.. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలు గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్–1980 అవార్డుకు, అంతర్రాష్ట్ర జల నిబంధనలకు స్పష్టంగా విరుద్ధమని అన్నారు. బీఆర్ఎస్ నేత హరీశ్ రావు చూపిస్తున్న లేఖ, కేవలం సమాచారం కోసం కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) పంపిన అంతర్గత లేఖ మాత్రమేనని, దానికి ఆమోదం తెలిపినట్టు కాదని తోసిపుచ్చారు. తెలంగాణ ప్రయోజనాలపై ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఈ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ ఇప్పటికే గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ), పోలవరం ప్రాజెక్ట్ అథరిటీ, సీడబ్ల్యూసీ, కేంద్ర జలశక్తి శాఖలకు లేఖలు రాశామని, ఈ సంస్థలన్నీ తెలంగాణ వాదనతో ఏకీభవించాయని తెలిపారు. ఈ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేస్తున్నామని, తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణకు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీని నియమించామని ఉత్తమ్ వెల్లడించారు. నేడు జరగాల్సిన వాదనలు వచ్చే సోమవారానికి వాయిదా పడ్డాయని, రిట్ పిటిషన్‌ను సూట్ పిటిషన్‌గా మార్చి దాఖలు చేయాలని కోర్టు నుంచి సూచన అందిందని తెలిపారు. వచ్చే వాయిదాకు తానే స్వయంగా హాజరై స్టే ఆర్డర్ కోరతామని చెప్పారు. తెలంగాణ మాత్రమే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలు కూడా ఈ ప్రాజెక్టును వ్యతిరేకిస్తున్నాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులను నిలిపివేయించడంలో సఫలమైందని మంత్రి ఉత్తమ్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే ఆ ప్రాజెక్టు ఆగిపోయిందన్నారు. పదేళ్ల పాలనలో జలవనరుల నిర్వహణలో బీఆర్ఎస్ ఘోరంగా విఫలమైందని ఆయన ఆరోపించారు.

# బీఆర్ఎస్ నాయకులు అసెంబ్లీ నుంచి తోకముడిచారు: శ్రీధర్‌బాబు



**ప్రభుత్వాన్ని నిలదీస్తామని చెప్పి అసెంబ్లీ నుంచి జారుకుందని విమర్శ**

**బీఏసీ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు యక్ష ప్రశ్నలు వేశారన్న మంత్రి**

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ శాసనసభ్యులు తోక ముడిచారని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీస్తామని చెప్పిన ప్రతిపక్షం అసెంబ్లీ నుంచి జారుకుందని ఆయన ఎద్దేవా చేశారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వాన్ని నిలదీస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు బీరాలు పలికారని అన్నారు. సభాపతిని అవమానపరిచేలా వారు వ్యవహరించినందుకు వారిపై చర్యలు తీసుకోవాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు. బీఏసీ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు యక్ష ప్రశ్నలు వేశారని అన్నారు. కానీ ఇప్పుడు మాత్రం సభలో కనిపించడం లేదని విమర్శించారు. శాసనసభలో ముఖ్యమైన అంశాలపై చర్చ జరిగే సమయంలో ప్రధాన ప్రతిపక్ష సభ్యులు గైర్హాజరు కావడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. వాస్తవాలను ప్రజల ముందు ఉంచేందుకే ప్రభుత్వం కృష్ణా జలాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఏర్పాటు చేసిందని వెల్లడించారు. ప్రతిపక్షనికి అభ్యంతరాలు ఉంటే సభలో చెప్పాలి కానీ బయట మాట్లాడటమేమిటని ఆయన ప్రశ్నించారు.


# టారిఫ్‌లతో రూ.49.8 లక్షల కోట్లు ఆర్జించాం: ట్రంప్ ప్రకటన

**టారిఫ్‌ల ద్వారా 600 బిలియన్ డాలర్ల ఆదాయం వచ్చిందన్న ట్రంప్**



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోమవారం టారిఫ్‌ల విధానంపై కీలక వ్యాఖ్యలు చేశారు. టారిఫ్‌ల (సుంకాలు) ద్వారా తమ దేశానికి 600 బిలియన్ డాలర్లకు పైగా ఆదాయం వచ్చిందని, త్వరలో మరిన్ని నిధులు రానున్నాయని ఆయన ప్రకటించారు. భారత కరెన్సీలో దీని విలువ సుమారు రూ.49.8 లక్షల కోట్లు. ఈ విధానం వల్ల దేశం ఆర్థికంగా బలపడటమే కాకుండా, జాతీయ భద్రత కూడా మెరుగుపడిందని ట్రంప్ వాదించారు. సుప్రీంకోర్టులో రానున్న కీలక తీర్పు నేపథ్యంలో మీడియా ఈ అంశాన్ని తక్కువ చేసి చూపుతోందని ఆయన ఆరోపించారు. తన ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫామ్‌లో ఆయన ఒక పోస్ట్ చేశారు. ‹మేం టారిఫ్‌ల ద్వారా 600 బిలియన్ డాలర్లకు పైగా వసూలు చేశాం. కానీ ఫేక్ న్యూస్ మీడియా దీని గురించి మాట్లాడటానికి ఇష్టపడటం లేదు. ఎందుకంటే వారు మన దేశాన్ని ద్వేషిస్తారు, అగౌరవపరుస్తారు. సుప్రీంకోర్టులో రానున్న అత్యంత కీలకమైన టారిఫ్‌ల నిర్ణయాన్ని ప్రభావితం చేయడానికే మీడియా ఇలా చేస్తోంది› అని ట్రంప్ ఆరోపించారు. టారిఫ్‌ల వల్లే అమెరికా మునుపెన్నడూ లేనంతగా ఆర్థికంగా, జాతీయ భద్రతాపరంగా బలంగా ఉందని, ప్రపంచంలో గౌరవం పెరిగిందని ఆయన పేర్కొన్నారు. 2025 జనవరిలో అధికారంలోకి వచ్చిన వెంటనే ట్రంప్, ఆయన బృందం టారిఫ్‌లను జాతీయ భద్రత, విదేశాంగ విధాన సాధనంగా ఉపయోగించడం ప్రారంభించడం తెలిసిందే. ఈ క్రమంలోనే ప్రపంచంలోని పలు దేశాల నుంచి దిగుమతి అయ్యే ఉత్పత్తులపై భారీ సుంకాలు విధించారు. ముఖ్యంగా భారత ఉత్పత్తులపై 50 శాతం టారిఫ్ విధించారు. ఈ నేపథ్యంలో భారత్ తన ఎగుమతుల కోసం ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తోందని 'సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్' పత్రిక ఒక కథనంలో పేర్కొంది. అమెరికాపై ఆధారపడటాన్ని తగ్గించుకుని, ఇతర దేశాలకు ఎగుమతులను విస్తరించేందుకు భారత్ ప్రణాళికలు రచిస్తోందని, ఈ విధానం రానున్న రోజుల్లో మరింత వేగవంతం కానుందని ఆ కథనం హైలైట్ చేసింది. భారత్‌కు అమెరికా అతిపెద్ద ఎగుమతి మార్కెట్ గా ఉంది. మన దేశ మొత్తం వస్తు ఎగుమతుల్లో దాదాపు 18 శాతం అమెరికాకే వెళుతున్నాయి. గార్మెంట్స్, లెదర్ ఉత్పత్తులు వంటివి ఇందులో ప్రధానమైనవి. అయితే, వ్యవసాయం, డెయిరీ వంటి సున్నితమైన రంగాల్లో అమెరికా ఉత్పత్తులకు ద్వారాలు తెరిచే విషయంలో భారత్ దృఢమైన వైఖరితో ఉండటంతో ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం కుదరడంపై సందేహాలున్నాయి.

## జల వివాదాలను సామరస్యంతో పరిష్కరించుకుందాం



గతేడాది కృష్ణా, గోదావరి నుంచి ఏకంగా 6,282 టీఎంసీల నీరు సముద్రంపాలైందని చంద్రబాబు గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని నదులన్నింటినీ అనుసంధానం చేయాల్సిందేనని, కృష్ణా-గోదావరి నదుల అనుసంధానం ప్రాజెక్టును కచ్చితంగా పూర్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. గోదావరిలో పుష్కలంగా ఉన్న నీటిని తెలంగాణ వినియోగించుకుని కాళేశ్వరం ప్రాజెక్టు కట్టుకున్నప్పుడు కూడా ఆంధ్రప్రదేశ్ ఎలాంటి అభ్యంతరం చెప్పలేదని అన్నారు. తెలుగు ప్రజలంతా ఐక్యంగా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని, రెండు రాష్ట్రాల మధ్య నీటి వివాదాలను శాశ్వతంగా పరిష్కరించడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీ రామారావు అనేక ప్రాజెక్టులు చేపట్టి సాగునీటి వ్యవస్థకు బాటలు వేశారని చంద్రబాబు కొనియాడారు. నాగార్జున సాగర్ జలాలను సద్వినియోగం చేసుకునేందుకు ఎన్టీఆర్ ఎస్ఎల్‌బీసీ, ఎస్ఆర్‌బీసీ కాలువలు నిర్మించారని గుర్తుచేశారు. ఆ తర్వాత తాను ముఖ్యమంత్రిగా కల్వకుర్తి, నెట్టెంపాడు వంటి ప్రాజెక్టులను పూర్తి చేశానని తెలిపారు. కృష్ణా డెల్టా ఆధునీకీకరణతో నీటిని ఆదా చేసి, తెలంగాణకు 20 టీఎంసీల నీటిని కేటాయించి భీమా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేశామని వివరించారు. గోదావరి నదిపై అలీ సాగర్, దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను కూడా చేపట్టామని తెలిపారు.

## సామరస్యంగా పరిష్కరించుకోండి

సమయంలో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కీలక ప్రశ్నలు సంధించారు. ప్రస్తుతం ఇది ప్రణాళిక దశలోనే ఉందని చెప్పినా, భవిష్యత్తులో ఈ ప్రాజెక్టు నిబంధనలకు విరుద్ధమని తేలితే ఇప్పటివరకు ప్రణాళికలు, సర్వేలు, డాక్యుమెంటేషన్‌పై ఖర్చు చేసిన ప్రజల సొమ్ము వృథ అవుతుందన్న ఆందోళనను వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా ముందుగానే పరిష్కార మార్గాలు అన్వేషించాల్సిన అవసరం ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు ఇరు రాష్ట్రాల ముందుకు మూడు స్పష్టమైన ప్రత్యామ్నాయాలను ప్రతిపాదించింది. మొదటిదిఈ వివాదాన్ని ఆర్టికల్ 131 కింద సివిల్ సూట్‌గా మార్చి సమగ్ర విచారణ జరపడం. రెండవదికేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఏర్పాటు చేసిన హై పవర్ కమిటీకి నిర్ణయాధికారాలు కల్పించి, అవసరమైతే ప్రాజెక్టుపై తాత్కాలిక ఆంక్షలు విధించే అవకాశం ఇవ్వడం. మూడవది న్యాయపోరాటాలకు వెళ్లకుండా ఇరు రాష్ట్రాల ప్రతినిధులు నేరుగా చర్చలకు దిగుతూ మధ్యవర్తిత్వం ద్వారా సమస్యను స్నేహపూర్వకంగా పరిష్కరించుకోవడం. ఈ మూడు మార్గాల్లో ఏది అనుసరించాలన్నదానిపై తమ ప్రభుత్వ నిర్ణయాన్ని తెలియజేయడానికి సమయం కావాలని తెలంగాణ ప్రభుత్వం కోరడంతో, సుప్రీంకోర్టు తదుపరి విచారణను ఈ నెల 12వ తేదీకి వాయిదా వేసింది. గోదావరి వంటి కీలక నదీజల అంశంలో చట్టపరమైన పోరాటాలకన్నా రాజకీయ పరిపక్వత, పరస్పర విశ్వాసం, సంభాషణలే రాష్ట్రాల భవిష్యత్తుకు మేలు చేస్తాయన్న సంకేతాలను సుప్రీంకోర్టు ఈ సందర్భంగా స్పష్టంగా ఇచ్చినట్టయ్యింది.

## సమాజ మార్పుకు దారిచూపిన పూలే దంపతులు


ఆర్టీసీ బస్సులో ప్రయాణించి బంజారాహిల్స్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌కు చేరుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రజలకు చేరువగా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ విధంగా ప్రయాణించినట్లు నేతలు తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులు అడిగిన ప్రశ్నలకు స్పందించిన సీఎం, సరదాగా వ్యాఖ్యలు చేస్తూ ఆ క్షణాన్ని మరింత హృద్యంగా మార్చారు. ఈ చిత్రంపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కూడా స్పందించారు. సమాజానికి మార్గనిర్దేశం చేసే గొప్ప సందేశం ఈ సినిమాలో ఉందని అన్నారు. మహిళల హక్కులు, విద్య కోసం పూలే దంపతులు చేసిన కృషి ఆదర్శనీయమని పేర్కొన్నారు. కులవివక్షను ఎదుర్కొంటూ సమానత్వాన్ని సాధించేందుకు వారు సాగించిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తినిచ్చేదేనని తెలిపారు. పూలే ఆశయాలను ఆచరణలో పెట్టేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ చిత్రం కేవలం ఒక బయోపిక్‌గా మాత్రమే కాకుండా, సమాజాన్ని ఆలోచింపజేసే దర్పణంగా నిలుస్తుందని రాజకీయ నేతలు, ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు.

## బంగ్లాదేశ్‌లో మరో దారుణం.. హిందూ మహిళపై అత్యాచారం, జుట్టు కత్తిరింపు

**కలిగంజ్‌లో హిందూ వితంతు మహిళపై ఇద్దరు అత్యాచారం**

**డబ్బులు అడిగితే నిరాకరించడంతో జుట్టు కత్తిరింపు**

**ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు**





బంగ్లాదేశ్‌లో మైనారిటీ హిందువులపై దాడులు కొనసాగుతున్నాయి. తాజాగా మరో దారుణం చోటుచేసుకుంది. ఓ వితంతు హిందూ మహిళపై ఇద్దరు వ్యక్తులు అత్యాచారానికి పాల్పడి, అనంతరం ఆమె జుట్టు కత్తిరించిన ఘటన కలకలం రేపుతోంది. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. కలిగంజ్‌లో బాధిత మహిళ రెండున్నరేళ్ల క్రితం షహీన్, అతని తమ్ముడి వద్ద కొంత భూమిని, ఇంటిని కొనుగోలు చేసింది. అప్పటి నుంచి షహీన్ ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ వేధింపులకు గురిచేస్తున్నాడు. శనివారం సాయంత్రం షహీన్, అతని స్నేహితుడు హసన్ ఆమె ఇంట్లోకి చొరబడి అత్యాచారానికి పాల్పడ్డారు. అనంతరం వారు ఆమెను డబ్బులు డిమాండ్ చేశారు. ఆమె నిరాకరించడంతో చెట్టుకు కట్టేసి జుట్టు కత్తిరించారు. నిందితులు ఈ ఉదంతాన్ని వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. బాధితురాలు స్పృహ కోల్పోవడంతో స్థానికులు ఆమెను ఆసుపత్రికి తరలించారు. కోలుకున్న అనంతరం ఆమె ఇద్దరిపై ఫిర్యాదు చేసింది. ఆసుపత్రిలో బాధితురాలి నుంచి ఫిర్యాదు స్వీకరించామని, నిందితులపై తగిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

# కొత్తగూడెంలో కేటీఆర్ అభినందనసభను విజయవంతం చేయండి

## జమ్మిగూడెం గ్రామ బిఆర్ఎస్ ముఖ్య నాయకుల పిలుపు

నవతరం అశ్వారావుపేట : భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు 7వ తేదీ బుధవారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు విచ్చేస్తున్న సందర్భంగా, కొత్తగూడెంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు నిర్వహించ తలపెట్టిన నూతన గ్రామ ప్రజాప్రతినిధుల అభినందన సభకు జమ్మిగూడెం గ్రామానికి చెందిన పార్టీ శ్రేణులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీ సంఖ్యలో తరలిరావాలని గ్రామ ముఖ్య నాయకులు పిలుపునిచ్చారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరుకానున్న కేటీఆర్, కొత్తగా ఎన్నికైన గ్రామ ప్రజాప్రతినిధులను స్వయంగా శాలువాలతో సత్కరించి వారిని అభినందించనున్నారని, ఈ కార్యక్రమం ద్వారా పార్టీ కేడర్‌లో నూతన ఉత్తేజం నింపేందుకు జమ్మిగూడెం నుంచి కార్యకర్తలు స్వచ్ఛందంగా కదలిరావాలని కోరారు. ఈ నేపథ్యంలో గ్రామ పరిధిలోని మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక సంస్థల ఎన్నికల్లో



పోటీ చేసిన అభ్యర్థులు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన, మహిళా విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కోట చిన్న బాబుగారు ఇకలేరు

### సంఘసేవకులు అభ్యుదయ భావాలు కలిగిన ప్రజల మనిషి ఇక లేరు అనే వార్త దిగ్భ్రాంతిని కలిగించింది





నవతరం: పెద్దసాన (టెక్కలి)టెక్కలి మండలం పెద్దసాన మాజీ సర్పంచ్, ల్యాండ్ లార్డ్, రైతు నాయకులు,సంఘ సేవకులు, బిఎస్అండ్ జె ఆర్ విద్యా సంస్థల అధినేత శ్రీ కోట చిన్నబాబు గారు(కోట మురళీధర్ తండ్రి గారు )ఈ రోజుసోమవారంపరమ పదిశీచారన్నవార్త తెలుసుకుని తీవ్ర దిగ్భ్రాంతికిగురైఅయ్యింది టెక్కలి నియోజకవర్గం. నియోజకవర్గపెద్దసాన స్వగృహంలో వారి పార్థివ దేహానికి సందర్శించి ఘనంగా నివాళులు అర్పించి తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసిన కేంద్ర మాజీ మంత్రి శ్రీమతి డా కిల్లి కృపారాణి దంపతులు.

# పోచారం మల్లన్న జాతరలో పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్





పటాన్చెరు, నవతరం: ముత్తంగి డివిజన్ పరిధిలోని పోచారం గ్రామంలో సోమవారం ఘనంగా నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం, మల్లన్న జాతర కార్యక్రమంలో శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మరియు ఎండీఆర్ ఫౌండేషన్ కోఉఫౌండర్, బిఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రాంత ప్రజలందరికీ ఆరోగ్యం, శాంతి, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షంచారు. జాతరలో పాల్గొన్న భక్తులతో ఆత్మీయంగా మమేకమై, సంప్రదాయాలు సంస్కృతి కాపాడుకోవాల్సిన అవసరాన్ని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు పృథ్వీరాజ్ ను సన్మానించారు.





# అమెరికాలో తెలుగు యువతి హత్య

## ఇండియాకు పరారైన నిందితుడు అర్జున్ శర్మ తమిళనాడులో అరెస్ట్

నవతరం,అశ్వారావుపేట : అమెరికాలో తెలుగు యువతి నిహారిక హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. నిహారికను హత్య చేసిన అనంతరం భారత్‌కు పరారైనట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అర్జున్ శర్మను తమిళనాడులో ఇంటర్‌పోల్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటన అంతర్జాతీయ స్థాయిలో సంచలనం రేపింది.అమెరికాలో నిహారిక హత్యకు గురైన తర్వాత కేసు తీవ్రతను దృష్టిలో పెట్టుకున్న అక్కడి పోలీసులు, ఇంటర్‌పోల్ సహకారంతో నిందితుడి కోసం గాలింపు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా అర్జున్ శర్మ భారత్‌కు పారిపోయినట్టు గుర్తించిన అధికారులు, అతని కదలికలను ట్రాక్ చేసి తమిళనాడులో అదుపులోకి తీసుకున్నారు. ఇంటర్‌పోల్ రెడ్ కార్నర్ నోటీసు ఆధారంగా ఈ అరెస్ట్ జరిగినట్లు సమాచారం. ప్రస్తుతం నిందితుడిని కస్టడీలోకి తీసుకున్న పోలీసులు, అతడిని అమెరికాకు అప్పగించే ప్రక్రియపై కసరత్తు చేస్తున్నారు. ఈ మేరకు చట్టపరమైన చర్యలు ప్రారంభమయ్యాయి. ఈ కేసు తెలుగు రాష్ట్రాలతో పాటు ప్రవాస తెలుగు సమాజంలో తీవ్ర ఆందోళనకు కారణమైంది. నిహారికకు న్యాయం జరగాలని, నిందితుడికి కఠిన శిక్ష పడాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు పూర్తి వివరాలు త్వరలో వెల్లడించే అవకాశముంది.

# ద్విచక్ర వాహనంపై గంజాయి పట్టివేత



నవతరం,అశ్వారావుపేట : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,సారపాక సెంటర్ వద్ద సుమారు 18 నుండి 20 కేజీల గంజాయి పోలీసులకు పట్టుబడింది. గంజాయి తరలించే క్రమంలో భద్రాచలం నుండి ద్విచక్ర వాహనం అతివేగంగా నడపడంతో ద్విచక్ర వాహనం యాక్సిడెంట్ కి గురయింది. పరిశీలిస్తే గంజాయి బయటపడింది.మూడు బ్యాగుల్లో 18 కేజీల గంజాయి, విడిగా రెండు కేజీలు తరలింపు . సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసు అధికారులు ఇద్దరు వ్యక్తుల్లో ఒకరు పరారీలో ఉండగా మరో వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. మరొకరు పరారీలో ఉన్నాడు.పారిపోయిన వ్యక్తి కోసం పోలీసు అధికారులు గాలింపు చర్యలు మొదలుపెట్టారు.

# సీమకు కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్యాయం

## తెలంగాణ అసెంబ్లీ వేదికగా వెల్లడయింది: భూమన



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి మరోసారి విమర్శలు గుప్పించారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం ఆగిపోవడానికి కారణం చంద్రబాబే అని ఆయన అన్నారు. సీమకు కూటమి ప్రభుత్వం ఎంత అన్యాయం చేస్తోందో తెలంగాణ అసెంబ్లీ వేదికగా వెల్లడయిందని చెప్పారు. రాయలసీమను చంద్రబాబు తాకట్టు పెట్టారని భూమన మండిపడ్డారు. తెలంగాణ సీఎం రేవంత్ ప్రయోజనాల కోసం చంద్రబాబు సీమ ప్రజలను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రాయలసీమ ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశంతో రూ. 7 వేల కోట్లతో జగన్ పనులను ప్రారంభించారని తెలిపారు. రాయలసీమకు వైఎస్ రాజశేఖరరెడ్డి ఎంతో చేశారని చెప్పారు. గాలేరు-నగరి, హంద్రీనీవా ప్రాజెక్టుల ద్వారా భూములను సస్యశ్యామలం చేశారని చెప్పారు. వైఎస్ వారసుడిగా జగన్ రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని కొనసాగించారని తెలిపారు. చంద్రబాబు రాయలసీమ వాసిగా ఉండి కూడా ఈ ప్రాంతానికి ఏమీ చేయలేదని విమర్శించారు.


ది హోమ్ ఫర్ ఆర్ఫన్ స్టూడెంట్స్

Plot No. 174 to 176, phase -1 B.N. Reddy Nagar,, OPP. ICOMM, Cherlapally, Hyderabad - 500 051. 9391221697

చదువుకునే పేద విద్యార్థులకు సువర్ణ అవకాశం

బి. యన్. రెడ్డి నగర్ ఫేజ్ - 1 ఐకాం ఎదురుగా చర్లపల్లిలో 1996 సం॥లో "ద హోంఫర్ ఆర్ఫన్ స్టూడెంట్స్" అనే విద్యార్థుల వసతి గృహము స్థాపించబడినది. ఈ సంస్థ నగరంలోని దాతల సహకారంతో నడుపబడుచున్నది. ఈ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశం ఏమంటే బాగా చదువగలిగి ఉండి. ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువు మానేసేవారిని కూలీలుగా కార్మికులుగా మారకుండా సమాజానికి పనికివచ్చే మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని. గ్రామీణ పేద విద్యార్థులకు హైదరాబాద్ నగరంలో ఉండి చదువగలిగే ఆర్థిక స్తోమత లేనివారికి వసతి, భోజనం, పుస్తకాలు, నోట్‌పుస్తకాలు. బస్‌పాస్ మరియు పరీక్షఫీజులు కూడా చెల్లించి వారి భావి జీవితము అత్యున్నతంగా ఉండేలా తీర్చిదిద్దాలని మా ఆశయం.

ఇందులో అడ్మిషన్ పొందగలిగే విద్యార్థులకు కులము. మతము పట్టింపులు ఏమీ ఉండవు. ఇందులో చదువుకోదలచిన విద్యార్థులకు నగరంలో ఏదైనా కళాశాలలో అడ్మిషన్ పొంది ఉండవలెను మంచి మార్కులు వచ్చిన అనాధ విద్యార్థులకు తల్లి లేదా తండ్రి లేనివారికి గ్రామీణ పేద విద్యార్థులకు మేనేజ్‌మెంట్ తరఫున కళాశాల యాజమాన్యంతో సంప్రదించి వీలైతే ఏదైనా మంచి కళాశాలలో ఫ్రీ అడ్మిషన్ ఇప్పించుటకు మా వంతు కృషి చేయగలము.

ఈ సంస్థ స్థాపించిన మొదటి సంవత్సరం నుండి ఇప్పటి వరకు ఇందులో చదివిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తూ అందరి మన్ననల్ని పొందుచున్నారు సుమారు 400 మంది గత 29 సం॥లలో ఈ హోమ్‌లో చదివి మంచి ఉద్యోగాలు సంపాదించి జీవితంలో స్థిరపడినారు

ఇందులో అడ్మిషన్ కోరకై విద్యార్థులు 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి (ఇంటర్ 1. 2. ఏదైనా డిగ్రీ ఫస్ట్ ఇయర్‌వారు) దరఖాస్తుకు అర్హులు గ్రామీణ అనాధ విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది తల్లి లేదా తండ్రి లేని నిరుపేద విద్యార్థులు. పేద విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చును. విద్యార్థులు తమ మార్కులకు సంబంధించిన మెమో. అదే విధంగా బోనోఫైడ్ సర్టిఫికేట్స్ (ప్రస్తుతం చదువుతున్న కళాశాలకు సంబంధించినది). తల్లిదండ్రులు లేనిచో మరణ ధృవీకరణ పత్రము ఆదాయం సర్టిఫికేట్ (ఎం.ఆర్.ఓ. గారిచే ధృవీకరించబడినది అయి ఉండాలి). అన్ని సర్టిఫికేట్స్ యొక్కజిరాక్స్ కాపీలను మరియు రెండు పాస్‌పోర్టుసైజు ఫోటోలను సొంత చిరునామా కలిగిన స్టాంపులు అంటించి కవరును పోస్టు ద్వారాగాని. ఇమెయిల్ ద్వారాగాని. వాట్సప్ (9391221697) ద్వారాగాని. స్వయంగా గాని పైన ఉన్న చిరునామాకు వెంటనే పంపించగలరు. పూర్తి వివరాలకుపైన నెంబర్లకు సంప్రదించగలరు.

అడ్మిషన్లు ప్రారంభమైనవి

అడ్రస్ కొరకు SCAN చేయండి

మనవి : కళాశాల ప్రిన్సిపాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు. ఉపాధ్యాయులు మరియు విద్యాశాఖ అధికారులు చదువుకునే పదవతరగతిలో ఉత్తీర్ణులైన పేద విద్యార్థులను ప్రోత్సహించి మా హోం కు పంపించగలరు.

గమనిక: ఈ వసతి కేవలం బాలురుకు మాత్రమే

Bittu Digitals Aler - 8919441120



ది హోమ్ ఫర్ ఆర్ఫన్ స్టూడెంట్స్ | THE HOME FOR ORPHAN STUDENTS

Plot No. 174 to 176, Phase -1 B.N. Reddy Nagar,, OPP. ICOMM, Cherlapally, Hyderabad - 500 051.



పదవ తరగతి పై బడిన చదువుతున్న ఇంటర్మీడియట్/ఐ.టి.ఐ/ పాలిటిక్నిక్/ డిగ్రీ/ ఇంజనీరింగ్/ పారా మెడికల్ కోర్సులు/ పి.జి కోర్సులు.

A golden Opportunity for Orphaned and underprivileged students studying Intermediate, ITI, Polytechnic, Degree, Engineering, Paramedical, or PG Courses after completing 10th class.

హైదరాబాద్‌లోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో చదువుతున్న అనాథ/ పేద విద్యార్థులకు సువర్ణ అవకాశం.

Students Studying in Government or Private Colleges in Hyderabad are Eligible.

మానవత్వం సహృదయం గల దాతల హార్థిక, ఆర్థిక సహాయ సహకారాలతో నిర్వహించబడుచున్న సంస్థ. గత 30 సం॥లలో సుమారు 400 మంది విద్యార్థులు ఈ హోమ్‌లో చదివి మంచి ఉద్యోగాలు సంపాదించి జీవితంలో స్థిరపడినారు.

With the support of kind-hearted and humanitarian donors, an organization is being run since last 30years about 400plus students studied and well setteled down happily in life.

బాలురకు మాత్రమే

ఉచిత వసతి, భోజనం, బస్‌పాస్, సౌకర్యాలతో

SCAN HERE For ADDRESS

ONLY FOR BOYS

Free Accommodation
Free Meals
Free Bus Pass
Other Essential Facilities.

అడ్మిషన్ల కొరకు పైన పేర్కొన్న అడ్రస్ లో సంప్రదించగలరు.

For Addmissions
Please Contact the Address Mentioned Above

Cell: 9391221697

# స్థానిక రైతులు వ్యతిరేకిస్తూ ఉంటే సర్వే చేస్తామనడం విడ్డూరం

**కార్గో ఎయిర్పోర్ట్ నిర్మాణం అవసరం లేదని రైతులు వ్యతిరేకత ఆందోళన కొనసాగుతుంటే ప్రభుత్వాధికారులు సర్వే అవసరమా**

**సర్వే చేస్తామని ప్రకటన చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థను వ్యతిరేకిస్తున్నట్లు ఉంది**

**ఈవిధానం ప్రజావ్యతిరేకము..**

**ఇది నియంతృత్వ విధానానికి చోటు కల్పించినట్లు ఉంది**

**కోటమి సర్కారు ఇచ్చిన హామీలను నెరవేర్చక ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడడం అక్షరాల ప్రజాస్వామ్యాన్ని నీరుగార్చడమేనని ఉద్యమకారులు ఆవేదన చెందుతున్నారు**



నవతరం: మందస:ఎమ్. గంగువాడ (మందస మండలం): స్థానిక రైతులు కార్గో వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో భూములు ఇచ్చేది లేదు అంటూ చేస్తున్న ఆందోళనను ప్రభుత్వాధికారులు పట్టించుకోకుండా భూములను సర్వే చేస్తామని ప్రకటన చేయడం హాస్యస్పదము విడ్డూరము. స్థానిక రైతులు కార్గో ఎయిర్పోర్ట్ కు భూములు ఇవ్వమంటుంటే ప్రభుత్వాధికారులు సర్వేకి సహకరించమని ప్రకటన విడ్డూరంగా ఉంది. నేడుమందస మండలం ఎమ్.గంగువడా బస్ షెల్టర్ లో కార్గో ఎయిర్ పోర్ట్ వ్యతిరేక కమిటీ అధ్యక్షులు కొమర వాసు ఆధ్వర్యంలో బాధిత రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కొమర వాసు మాట్లాడుతూ రెండు రోజుల క్రితం మందస తహశీల్దార్ కార్యాలయంలో కార్గో ఎయిర్ పోర్ట్ ప్రత్యేక అధికారి,లీగల్ ఎడ్వైజర్ ఎమ్.వెంకటేశ్వర రావు,పలాస ఆర్.డి.ఓ జి.వెంకటేశ్వర రావు గారు చేసిన పత్రిక ప్రకటనని బాధిత రైతులు తరుపున పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. కార్గో ఎయిర్పోర్ట్ కు వ్యతిరేకంగా మందస,వజ్రపుకొత్తూరు మండలాలునాలుగు పంచాయతీల రైతులు & ప్రజలందరూ ఏకగ్రీవంగా కార్గో ఎయిర్ పోర్ట్ కు సెంట్ భూమి కూడా ఇచ్చేది లేదని సంవత్సర కాలంగా అవిశ్రాంతంగా పోరాడుతుంటే ప్రభుత్వంకి కనిపించడం లేదని ప్రశ్నించారు.ప్రత్యేక అధికారి,పలాస ఆర్.డి.ఓ గారు స్వయంగా మీరే మా గ్రామాలకు వచ్చినప్పుడు గ్రామ తీర్మానాలు రాసి భూములు ఇవ్వమని ముక్తకంఠంతో చెప్పినప్పటికీ మళ్లీ సర్వేకు వస్తాం సహకరించండి అనడం విడ్డూరంగా ఉందన్నారు. కార్గో ఎయిర్ పోర్ట్ వ్యతిరేక పోరాట కమిటీ కార్యదర్శి జోగి అప్పారావు మాట్లాడుతూ సర్వేలు పేరిట ప్రైవేట్ సంస్థలకు తీసుకొని వచ్చి ఇక్కడ పనికొస్తుందా లేదా టెస్ట్ చేస్తామన్నడం వెనక ఉద్దేశం ఏముందని, అధికారులు అనేవారు రైతుల యొక్క అభిప్రాయాన్ని ప్రభుత్వానికి తెలియపరచకుండామీకున్న సొంత నిర్ణయాన్ని రైతులపై రుద్దాలని అది ప్రజాస్వామ్య హక్కులకు విఘాతం కాదా అని వారు ప్రశ్నించారు.ఇక్కడ పనికొచ్చిన పనికి రాకపోయినా వందలాది మంది రైతు కూలీలు జీడి కొబ్బరి మునగా పనస మామిడి వాణిజ్య పంటలపై ఆధారపడి జీవిస్తున్నారు. వారి యొక్క జీవితాలను విధ్వంసం చేసే కార్గో ఎయిర్ పోర్ట్ ఇక్కడ పెట్టడానికి వీలులేదని రైతులు వ్యతిరేకిస్తున్నారని ప్రభుత్వానికి మీరు ఎందుకు నివేదిక ఇవ్వడం లేదు. మీరు ప్రజా ప్రభుత్వములో అధికారులుగా ఉండి అన్ని జీతభత్యాలను ప్రజల కష్టార్జీతముతో పొందుతున్న మీరు ప్రజల సమస్యను గాలికి వదిలి ఇక్కడున్న పరిస్థితులను ప్రభుత్వానికి నివేదించకపోవడం తప్పు కాదా అని వారు ఆవేదనతో అధికారులను ప్రశ్నించారు.మామిడి తులసయ్య మాట్లాడుతూ స్థానిక ఎంపీ,ఎమ్మెల్యే గారు ఎందుకు మళ్ళీ మళ్ళీ అధికారులని మా గ్రామాలకు పంపిస్తున్నారు.రైతులు యొక్క ప్రతిఘటన చూసి కూడా రైతులకు ల్యాండ్ పోలింగ్ పద్ధతులు ద్వారా ఎకరా తీసుకొని 25 సెంట్లు ఇస్తాం , సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఉన్న రేట్ల కంటే అదనంగా ఇస్తామనడం హాస్యాస్పదంగా ఉందన్నారు.కార్గో ఎయిర్ పోర్ట్ వ్యతిరేక కమిటీ మీడియా వింగ్ కన్వీనర్ బత్తిని లక్ష్మణ్ మాట్లాడుతూ బాధిత రైతులు నుంచి ఒక్క అంగుళం భూమి కూడా ఇవ్వమంటే రేట్లు ల్యాండ్ ఫ్యూలింగ్ కోసం ఎందుకు మాట్లాడుతున్నారని ప్రశ్నించారు.ప్రత్యేక అధికారి, ఆర్డీవో గారు మీరు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదలుగా ఉండాలి కానీ ప్రైవేట్ సంస్థలకు కార్పొరేట్ సంస్థలకు మీరు వారదులు కారని గుర్తు చేశారు.స్థానిక సర్పంచ్ పొట్టి ధర్మారావు మాట్లాడుతూ అధికారులుగా ఉన్న మీరు రైతుల యొక్క అభిప్రాయాన్ని సమగ్రమైన సమాచారాన్ని ప్రభుత్వం దగ్గర విన్నవించి మాకు మా రైతులకు అండగా ఉండాలని మనవి చేస్తున్నామన్నారు. బాధిత రైతులుగా ఉన్న మేము భూములు ఇవ్వమంటున్నా సరే పదేపదే భూములు వెంట పడడం మా పచ్చని గ్రామాల్లో ఉద్రిక్త వాతావరణం సృష్టించడానికి మీరే మూల కారణమవుతారు.బాధిత రైతు జుత్తు భూపతి మాట్లాడుతూ ఇప్పటికే రైతులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారు మళ్లీ మళ్ళీ గ్రామాలకు వచ్చి సర్వేలు చేస్తామంటే సర్వేలను వ్యతిరేకిస్తాం.రైతులను గందరగోళపరచడానికి మీరు చేస్తున్న కుట్రలను తిప్పి కొడతాం. బాధిత రైతు బడి చిత్త కూర్మరావు మాట్లాడుతూ మళ్లీ చెప్తున్నాం కార్గో ఎయిర్ పోర్ట్ అనే పేరుతో మా ప్రాంతంలోకి వచ్చి భంగపడడం తప్పదని గుర్తు చేస్తున్నాము. దయచేసి ఇప్పటికైనా సర్వేలు ఆపండి కార్గో ఎయిర్పోర్ట్ పేరుతో మా గ్రామాల్లోకి రావద్దని విజ్ఞప్తి చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు పొట్టి ఎర్రయ్య, పొట్టి యోగేశ్వర్ రావు,దున్న రామారావు, రత్నాల చలపతి, గుంటు రామస్వామి, చిత్త గున్నయ్య,ఇప్పిలి చిరంజీవి,సుంకర దిలీప్, ఇరోతు కృష్ణా రావు,నెమలపురి సత్యం ,పొట్టి మోహన్ రావు ,తామడ హేమరాజు తదితర రైతులు పాల్గొన్నారు.. అని కార్గో ఎయిర్పోర్ట్ వ్యతిరేక పోరాటసమితికన్వీనర్ చబత్తిన లక్ష్మణ్ M A పత్రికలకు తెలియజేశారు.



## బ్యాంకులు సరైన భద్రతను ఏర్పాటు చేసుకోవాలి

**జిల్లాలోని అన్ని బ్యాంకుల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 5, నవతరం: ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని అన్ని బ్యాంకుల అధికారులతో సోమవారం ఎస్పీ రోహిత్ రాజు సమావేశమయ్యారు. ముఖ్యంగా ఏటిఎంలలో జరుగుతున్న చోరీలు బ్యాంకులలో జరుగుతున్న దొంగతనాలను ఉద్దేశించి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు.అలాంటి సంఘటనలు జిల్లాలో జరగకుండా బ్యాంకు అధికారులు తమ తమ బ్యాంకులకు సంబంధించి పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. బ్యాంకుల లోపల మరియు వెలుపల అన్ని ప్రదేశాలలో సీసీ_మెరాలను ఏర్పాటు చేసుకుని, నిరంతర పర్యవేక్షణ ఉండేలా చూసుకోవాలని సూచించారు. బ్యాంకులలో ఉండే సెక్యూరిటీ అలారం యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.ఎటిఎం లలో నగదును లోడ్ చేసేటప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని,అక్కడ సీసీ_మెరాలు నిరంతరం పనిచేసేలా ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలని సూచించారు.ఎటిఎం ల వద్ద సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేసుకోవడం ఉత్తమమని తెలిపారు.సామాజిక బాధ్యతలో భాగంగా సైబర్ క్రైమ్స్ పై బ్యాంకుల తరఫునుండి కూడా జిల్లా ప్రజలకు నిత్యం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు.ఇందులో భాగంగా కరపత్రాలను,పోస్టర్లను తయారుచేసి ముఖ్యమైన ప్రదేశాల్లో అతికించాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడి నగదును కోల్పోయిన బాధితులకు నేరగాళ్ల అకౌంట్లలో ఫ్రీజ్ చేయబడిన నగదును త్వరితగతిన వారికి అందేలా పోలీస్ శాఖతో సమన్వయం పాటిస్తూ చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.

# చారిత్రక ఆనవాళ్లు పట్టని కబ్జాలు 200 ఏళ్ల చింతబాయి కబ్జాకు ప్రయత్నాలు

**::: హైడ్రా ప్రజావాణికి 32 ఫిర్యాదులు**





హైదరాబాద్, నవతరం: చెరువులే కాదు.. ఊట బావులను కూడా వదలడం లేదు. గతంలో వందలు, వేలాదిమందికి తాగునీరందించిన ఓపెన్ బావులను నేటి ప్రభుద్ధులు పూడ్చేసి ప్లాట్లుగా చేసి విక్రయించేస్తున్నారు. నగరంలో ఇలా అనేక ఓపెన్ బావులు కనుమరుగవ్వగా.. తాజాగా అల్వాల్లో సజీవంగా ఉన్న దానిపై కబ్జారాయుళ్ల కన్ను పడింది. 200 ఏళ్ల ఓపెన్ బావిని కాపాడి.. చారిత్రక ఆనవాళ్లను పరిరక్షించాలంటూ వెన్రాక్ ఎన్క్లేవ్ నివాసితులు హైడ్రా ప్రజావాణికి వచ్చి విన్నవించారు. పార్కులు, రహదారులు ఇలా అనేకం ఆక్రమణలై శాశ్వత భవనాలు వచ్చేయగా.. హైడ్రా వచ్చిన తర్వాత చాలా పార్కులకు ప్రాణం పోసారంటూ పలువురు అభినందిస్తున్నారు. తమ పార్కులను కూడా కాపాడి ప్రాణవాయువు అందించాలని వినతిపత్రాలు అందజేస్తున్నారు. ఇలా సోమవారం హైడ్రా ప్రజావాణికి 32 ఫిర్యాదులు అందాయి. వీటిని హైడ్రా అడిషనల్ కమిషనర్ ఆర్. సుదర్శన్ పరిశీలించి.. సంబంధిత అధికారులకు పరిష్కార బాధ్యతలు అప్పగించారు.

**ఫిర్యాదులు ఇలా....**

- మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా అల్వాల్ లోని వెన్రాగ్ ఎన్క్లేవ్లో చారిత్రక ఊటబావిని కొంతమంది కబ్జా చేయడానికి ప్రయతిస్తున్నారని అక్కడి నివాసితులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. 200 ఏళ్ల చరిత్ర ఉన్న చింతబాయి ఓపెన్ బావి ఎంతో మందికి తగునీరందించిందని.. దానిని కాపాడాలని కోరారు.వెన్రాగ్ ఎన్క్లేవ్ లే ఔట్ వేసినప్పుడు ఓపెన్ స్పేస్గా చూపించారని పేర్కొన్నారు. ఇప్పుడదే కబ్జా అవుతోందని దానిని కాపాడాలని వనతిపత్రం అందజేశారు.
- రంగారెడ్డి జిల్లా సరూర్నగర్ మండలం ఆర్కే పురం డివిజన్లోని గ్రీన్హిల్స్ కాలనీలో 6087 గజాల ఓపెన్స్పేస్ వదిలిపెట్టారు. ఇప్పటికే కొంత స్థలం కబ్జాకు గురయ్యిందని.. వెంటనే సర్వే జరిపించి రికార్డుల ప్రకారం ఉన్న భూమిని కాపాడి.. మా కాలనీకి మంచి పార్కును నిర్మించాలని అక్కడి నివాసితులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.
- మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా నిజాంపేట సర్కిల్ పరిధిలోని చిల్డ్రెన్ పార్కు దగ్గరలోని మురుగునీరు, వరదనీటి కాలువను ఇష్టానుసారం మార్చేస్తున్నారని.. గతంలో ఎలా ప్రవహించేదో అలాగే ఉంచాలని కౌశల్యా కాలనీ వాసులు వినతి పత్రం సమర్పించారు. వారి రియల్ ఎస్టేట్ సామ్రాజ్యాలకు అనువుగా కాలువను తిప్పి వరద సాఫీగా సాగేందుకు అవకాశం లేకుండా మారుస్తున్నారని.. వెంటనే కలుగ చేసుకుని గతంలో మాదిరి వరద సాగేలా చూడాలని కోరారు.
- ఐటీ హబ్కు చేరువలో అత్యంత విలువైన ఖాజాగూడలో ఉన్న ఖాజాగూడ చెరువు ఎఫ్టీఎల్ పరిధిలోని వెయ్యి గజాల వరకూ కబ్జాచేసేశారని హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదు చేశారు. దీనిని 250 గజాల చొప్పున 4 ఫ్లాట్లుగా చేసి ఇంటి నంబర్లు కూడా తెచ్చుకున్నారని... హైడ్రా రంగంలోకి దిగి ఖాజాగూడ పెద్దచెరువు ఎఫ్టీఎల్ పరిధిని రక్షించాలని కోరారు.





## బైక్ దొంగల ముఠా అరెస్ట్

శేరిలింగంపల్లి, నవతరం: సైబరాబాద్ మరియు సంగారెడ్డి జిల్లాల్లో పలు బైక్ దొంగతనాలకు పాల్పడిన ఒక పేరుమోసిన ముఠాను మియాపూర్ పోలీసులు విజయవంతంగా పట్టుకున్నారు. దొంగిలించబడిన ఒక కేటీఎం డ్యూక్ బైక్కు సంబంధించి అందిన ఫిర్యాదు ఆధారంగా, ప్రత్యేక పోలీసు బృందాలు నేరస్థులను పట్టుకుని, వారి కార్యకలాపాలను భగ్నం చేశాయి.

**స్వాధీనం చేసుకున్న వస్తువులు**

● 21 బైక్లు స్వాధీనం ● 1 టూల్ కిట్ (విడిభాగాలను విడదీయడానికి ఉపయోగించేది) ● 1 లెటర్ సెట్ (ఇంజిన్ / ఛాసిస్ నంబర్లను మార్చడానికి ఉపయోగించేది)

**ఈ భద్రతా చిట్కాలను పాటించి మీ ఆస్తిని రక్షించుకోండి**

- ఇళ్ల బయట వాహనాలను అభద్రంగా పార్క్ చేయవద్దు.
- అధీకృత పార్కింగ్ ప్రదేశాలను మాత్రమే ఉపయోగించండి.
- మీ నివాస ప్రాంగణంలో సీసీటీవీ_మెరాలను ఏర్పాటు చేసుకోండి.

**అప్రమత్తంగా ఉండండి**

అనుమానాస్పద కార్యకలాపాల గురించి 100కు డయల్ చేయడం ద్వారా లేదా సమీపంలోని పోలీస్ స్టేషన్ను సందర్శించడం ద్వారా ఫిర్యాదు చేయండి.

## సమగ్ర నివేదిక ఇవ్వండి... సమాచార శాఖకు హైకోర్టు నోటీసులు

**చిన్న పత్రికలకు అన్యాయం జరిగిందంటూ కోర్టుక్కిన ఆంధ్రప్రదేశ్ పత్రికా సంపాదకుల సంఘం**

**పిటిషన్ ను విచారించిన ధర్మాసనం**

**పిటిషన్ పరిశీలించి రెండు వారాలలో కౌంటర్ దాఖలు చేయాలని సమాచార శాఖకు హైకోర్టు సిజే ఆదేశం**

నవతరం: అమరావతి: కోర్టు ఉత్తర్వుల కోసం ఉత్కంఠతగా ఎదురుచూస్తున్న ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టులులి సమాచార శాఖ ఎటువంటి నిర్ణయం తీసుకున్న మరోసారి హైకోర్టు మెట్లెక్కేందుకు సిద్ధం.





## బిఆర్ఎస్ పార్టీ అభినందన సభ వేదిక కొత్తగూడెం నుండి ఖమ్మంకు మార్పు

నవతరం అశ్వారావుపేట : భారత రాష్ట్ర సమితి (బిఆర్ ఎస్) పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జనవరి 7వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అభినందన సభకు రావలసి ఉండగా.. అనివార్య కారణాల వలన అభినందన సభ వేదికను కొత్తగూడెం నుండి ఖమ్మంకు మార్చబడినది. నాయకులు కార్యకర్తలు అందరూ గమనించవలసిందిగా బి ఆర్ ఎస్ జిల్లా కార్యదర్శి రేగ కాంతారావు ఓ ప్రకటనలో తెలిపారు. కావున ఈనెల 7న ఉదయం 11 గంటలకు ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు పార్టీ తరఫున గెలిచిన సర్పంచులకు ఉపసర్పంచుల అభినందన సభకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్టీ సర్పంచులు ఉపసర్పంచులు పార్టీ నాయకులు హాజరు కావలసిందిగా కోరారు. ఈ అభినందన సభకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ముఖ్యఅతిథిగా పాల్గొంటారన్నారు. కావున జిల్లాలోని మాజీ శాసనసభ్యులు, అన్ని మండలాల అధ్యక్షులు, టౌన్ పార్టీ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్, మాజీ ఎంపీపీ, మాజీ జడ్పిటిసిలు, సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, విద్యార్థి, యువజన నాయకులు, మాజీ వార్డు సభ్యులు, మహిళా నాయకులు, ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనారిటీ ముఖ్య నాయకులు, సోషల్ మీడియా నాయకులు, ఉద్యమకారులు, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై ఈ అభినందన సభను విజయవంతం చేయవలసిందిగా కోరారు.

# మేడారం మహా జాతరపోస్టర్‌ను ఆవిష్కరించిన తెలంగాణ సీఎం రేవంత్






హైదరాబాద్, నవతరం: తెలంగాణ శాసనసభలో మేడారం మహా జాతర సందడి నెలకొంది. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క, దేవాదాయ ధర్మాదాయ అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, ఎస్సీ ఎస్టీ సంక్షమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో పాటు పలువురు మంత్రులకు మేడారం మహా జాతర ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ సందర్భంగా మేడారం ఈఓ వీరస్వామి, సమ్మక్కఉసారలమ్మ పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, పలువురు పూజారులు ఆలయ సంప్రదాయం ప్రకారం కంకణం కట్టి, కండువా కప్పి, బంగారం అందజేసి మేడారం జాతరకు ఆహ్వానించారు. ప్రముఖులకు అధికారికంగా ఆహ్వాన పత్రికలు అందజేసి మహా జాతరకు రావాలని మంత్రులు కోరారు. ఈ నెల 28 నుంచి 31 వరకు మేడారం మహా జాతర జరగనుంది. మేడారం అభివృద్ధికి ప్రభుత్వం రూ.230 కోట్లతో విస్తృత పనులు చేపట్టింది. ఈ నెల 19న సమ్మక్కఉసారలమ్మల గద్దెలు, ఆలయ ప్రాంగణ పునరుద్ధరణ పనుల ప్రారంభోత్సవాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించనున్నారు. సరికొత్తగా అభివృద్ధి చేసిన మేడారం ఆలయ ప్రాంగణం మరో వెయ్యి సంవత్సరాల పాటు నిలిచేలా, పూర్తిగా రాతి కట్టడాలతో నిర్మితమవుతోంది. సమ్మక్కఉసారలమ్మల త్యాగాలు, ఆదివాసీల చరిత్ర ప్రతిబింబించేలా ద్వారాలు, ప్రహరీలు రూపొందించారు. ఆదివాసి సంస్కృతి, ఆధ్యాత్మికత, ఆధునికత సమ్మేళనంగా మేడారం ముస్తాబైంది. ఏటా లక్షల సంఖ్యలో భక్తులు మేడారాన్ని దర్శించుకుంటున్న నేపథ్యంలో, రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు మరియు ఇతర ప్రముఖులకు మేడారం మహా జాతర ఆహ్వాన పత్రికలను అధికారికంగా అందజేశారు. ఆహ్వానం అందుకున్న ప్రముఖులు ఆదివాసి అతిపెద్ద జాతరకు తప్పకుండా హాజరవుతామని తెలిపారు.


# కొన్ని వృత్తులు చరిత్రలో నిలవాలని ఆకాంక్ష!

**సాంప్రదాయ వృత్తులకు**
**జీవం పోసే కొంతమంది వ్యక్తులు!**

**ఈ కోవకు చెందినవారు ఈ హరిదాసు గారు!**

**ఈయన పేరు హరిదాసుగారు...**
**ఆయనకు కచ్చితంగా ఇంకో పేరు ఉండి ఉంటుంది...**

**కానీ జనాలకు తెలిసిన పేరుమాత్రం హరిదాసే!**



నవతరం: అన్నవరం:..కొన్నేళ్ల నుంచి ఈయన ధనుర్మాసంలో తుని పట్టణానికి విచ్చేసి సంక్రాంతి వరకు వీధుల్లో హరినామ సంకీర్తనలు పాడుతుంటారు. ఈ వృత్తిలో చాలామంది బాధ్యతగా వృత్తి ధర్మాన్ని హరినామస్మరణ చేసుకుంటూ ఉన్నటువంటి వారు ప్రాంతాలలో ఉన్నారు. అయితే అందుబాటుగమన దృష్టిలో వచ్చిన ఈ హరిదాసు గారు నేడు. ఈయన సంకీర్తనలు వినగానే జనం బయటకు వచ్చి నమస్కరించి బియ్యం దక్షణగా ఇస్తుంటారు... చాలా ఏళ్ల పాటు ఈయన కాలినడకనే అన్ని వీధులు తిరుగుతుండేవారుఅని స్థానికులు చెప్తున్నారు. ఇప్పుడు వయసు మీద పడడంతో చిన్న మోపెడ్ మీద తిరుగుతున్నారు. ఆర్థికముగా లాభాలు ఆర్జించేవృత్తికానే కాదు! వయోభారం ఉన్నప్పటికీ పట్టు వదలనే విక్రమార్కుని వలెనే సాంప్రదాయ వృత్తి కోసం చరిత్రలో తన వృత్తి నిలవాలని ఆకాంక్షతోఇలా ఈయన ఈ నెల రోజులు హరి నామ సంకీర్తన చేస్తుంటారు. అయితే ఈయనకు పెద్దగా మిగిలేది ఏమీ ఉండదు కానీ ప్రతి యేటా ధనుర్మాస వేళదర్శనమిస్తుంటారు.. ఈ వయసులో కూడా అంత దూరం నుంచి వచ్చి ఎందుకు కష్టపడుతున్నారు అని ఈయనను ప్రశ్నించేవారికిఇది పూర్వీకులుమాకిచ్చిన సంపద.మాకు మాత్రమే ఇచ్చిన సంపద....!.. పెద్దలు వృత్తిని ఆచార వ్యవహారాలను సాంప్రదాయాలను మనకిచ్చిన వారసత్వ సంపదలను మనము విస్మరిస్తే ఆ సాంప్రదాయాలు మరుగునపడి చివరకు అది చరిత్రలో కానరాన్ని పరిస్థితులు తలెత్తుతాయని అందుకుమా పెద్దలు హరినామ సంకీర్తనలు నేర్పించి మమ్మల్ని ఇలా తయారు చేశారు. వారు మాకు ఎప్పుడూ చెప్పే ఒక మాట ఏంటంటే...మనం సంప్రదాయపరిరక్షకులం.. ఒకవేళ మనం ఈ వృత్తి చేయకపోతే ఇంవరూ చేయరు..ఒకప్పుడు హరిదాసులు ఉండేవారు అని భవిష్యత్తు తరాలు మాట్లాడుకుంటాయి.. ఆ పరిస్థితి రాకుండా ఓపిక ఉన్నంతవరకు ఈ వృత్తిని కొనసాగించండి.. సంపద కోసం కాదు సంప్రదాయ పరిరక్షణ కోసం హరి నామ సంకీర్తనలు పాడండిcc అంటూ మా పెద్దలు మాకు ఉపదేశించారు అని ఈ హరిదాసు గారు చెప్తూ ఉంటారు.పరిస్థితులు మారాయి, పద్ధతులు మారాయి... సంప్రదాయాలు కూడా మారుతున్నాయి...అయినా సంప్రదాయ పరిరక్షణకు ఇలాంటి హరిదాసులు చేస్తున్న కృషికి తప్పకుండా హాట్సాఫ్ చెప్పాల్సిందే. ఈ హరిదాసు గారు కేవలం తన వృత్తికే కాదు తన సాంప్రదాయానికి కాదు నేటి తరానికి మార్గదర్శకుల సాంప్రదాయ వృత్తులను విస్మరించి వాటిని మర్చిపోయే పరిస్థితులు చేస్తున్న తరాలకు సాంప్రదాయం మరుగున పడకుండా ఉండేందుకు దోహదపడుతున్నారని చెప్పుటకు అతిశయోక్తి లేదు.







## కొలువుదీరిన కుత్బుల్లాపూర్ ట్రస్మా కొత్త కమిటీ

### సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీ ఎన్నిక

### అభినందించిన ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శివరాత్రి యాదగిరి

కుత్బుల్లాపూర్, నవతరం: తెలంగాణ రాష్ట్రంలో రికగ్నైజ్డ్ ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శివరాత్రి యాదగిరి తెలిపారు. ఆదివారం కుత్బుల్లాపూర్ మండలం పరిధి (పూర్ణిమ భవన్) లో ఏర్పాటు చేసిన ట్రస్మా మండల సర్వసభ్య సమావేశం ఎన్నికల కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శివరాత్రి యాదగిరి ముఖ్య అతిథిగా హాజరై కొత్తగా కొలువుదీరిన కుత్బుల్లాపూర్ మండల నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. జే నాగరాజ్ గౌడ్ ట్రస్మా మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎలక్షన్ కమిషనర్ గా నిర్వహించిన ఎన్నికలో నలుగురు సభ్యులు అధ్యక్ష పదవికి నామినేషన్ సమర్పించగా ప్రధాన కార్యదర్శిగా ఒకరు, ఆర్థిక కార్యదర్శిగా ఇద్దరు నామినేషన్ సమర్పించారు. దీనికి పెద్దలందరూ సమక్షంలో ఎన్నిక ఓటింగ్ కాకుండా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం కొరకు పోటీలో నిలిచిన నలుగురు అధ్యక్షులలో ముగ్గురు గౌరవంగా పెద్దలపై ఉన్న గౌరవంతో ఏకగ్రీవంగా ఎన్నికకు సహకరించి అధ్యక్షులుగా జీ తిరుపతిరెడ్డిని , ప్రధాన కార్యదర్శిగా_ నర్సిరెడ్డిని, కోశాధికారిగా డాక్టర్ టీ పవన్ కుమార్ ల ఏకగ్రీవ ఎన్నికకు సహకరించి నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికలకు సహకరించిన షబానా అఫ్రోజ్, డాక్టర్ బోసాని బాలరాజు బల్వంత్ కుమార్ లకు కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీడియా సెల్ కన్వీనర్ డాక్టర్ బోసాని బాలరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు డేనియల్ రాజ్ వనజ అశోక్, మహబూబ్నగర్ జిల్లా నుండి విచ్చేసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు మెగా రెడ్డి, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఈశ్వర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి అశోక్, మేడ్చల్ జిల్లా కోశాధికారి కే పరశురామ్ గౌడ్, మేడిపల్లి మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు కే శ్రీనివాసచారి, సీనియర్ కరస్పాండెంట్ టీ కోటిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల కార్యవర్గ సభ్యులు మండల ప్రాథమిక సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినందుకు పేరుపేరునా కృతజ్ఞత అభినందనలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు జి తిరుపతిరెడ్డి ప్రధాన కార్యదర్శి కే నర్సిరెడ్డి ఆర్థిక కార్యదర్శి డాక్టర్ టీ పవన్ కుమార్ లను రాష్ట్ర , జిల్లా మండల సభ్యులు సన్మానం చేశారు.

## శబరిమల బంగారం అదృశ్యం కేసులో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

కేరళలోని శబరిమల ఆలయంలో బంగారం అదృశ్యం వ్యవహారానికి సంబంధించి సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కనీసం దేవుణ్ణి కూడా వదిలిపెట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆలయం జోలికి వెళ్లకుండా ఉండాల్సిందని వ్యాఖ్యానించింది. ఈ కేసులో ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డు మాజీ సభ్యుడు శంకర్‌దాస్ కూడా బాధ్యుడేనని పేర్కొంది. శబరిమల ఆలయంలో బంగారం అదృశ్యం వ్యవహారంపై దర్యాప్తు కొనసాగుతోంది. 2019లో బంగారం పూత పూసిన రాగి రేకులను ఎలక్ట్రో ప్లేటింగ్ కోసం స్మార్ట్ క్రియేషన్స్ సంస్థకు అప్పగించారు. ఆ ప్లేట్ల మొత్తం బరువు 42.100 కిలోలు కాగా, ఎలక్ట్రోప్లేటింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత వాటిపై ఉండే బంగారంలో కొంత అదృశ్యమైంది. దీనిపై సిట్ దర్యాప్తు జరిపింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఉన్నికృష్ణన్ పొట్టి దానిని ప్రైవేటుగా మళ్లించాడని ఆరోపించారు. ఎలక్ట్రోప్లేటింగ్ అనంతరం ఉన్ని కృష్ణన్ తనకు 474.90 గ్రాముల బంగారం ఇచ్చాడని గోవర్ధన్ అనే మరో నిందితుడు చెబుతూ, ఆ బంగారాన్ని సిట్‌కు అప్పగించాడు.

# సేవ సేమ్ టూ సేమ్.. డ్యూటీ డ్రెస్ ఉండదంతే

## యువ ఆపదమిత్రులకు దిశానిర్దేశం చేసిన హైడ్రా అడిషనల్ డైరెక్టర్









హైదరాబాద్, నవతరం: ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు యువ ఆపద మిత్రులు, డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్సు ఒకే రకమైన విధులు నిర్వహిస్తారు. డీఆర్ ఎఫ్ వాళ్లు డ్యూటీ డ్రెస్ వేసుకుంటారు.. యువ ఆపద మిత్రులు రోజూ వేసకునే దుస్తులు దరిస్తారు. సేవలన్నీ సేమ్ టు సేమ్‌– అని హైడ్రా అడిషనల్ డైరెక్టర్ వర్ల పాపయ్య అన్నారు. విపత్తుల సమయంలో తమను తాము కాపాడుకోవడమే కాకుండా.. చుట్టుపక్కల ఉన్నవారిని కూడా రక్షించాలనే లక్ష్యంతో హైడ్రా ఆధ్వర్యంలో ఫతుల్లాడలో నిర్వహించిన 'యువ ఆపద మిత్ర' పథకం రెండో బ్యాచ్ శిక్షణను ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి జిల్లాల నుంచి వివిధ కళాశాలలకు చెందిన మొత్తం 103 మంది విద్యార్థులు హాజరుకావడం ఎంతో ఆనందకరమని తెలిపారు. మన గురించి, మన కుటుంబం కోసమే కాకుండా.. మన చుట్టూ ఉన్న సమాజం గురించి ఆలోచించినప్పుడే జీవితానికి నిజమైన అర్థం ఉంటుంది అని అన్నారు. చదువు, వృత్తి నైపుణ్యంలో భాగంగా.. అనేక అంశాలలో శిక్షణ తీసుకుంటారు.. అది మీ భవిష్యత్ కోసం, కాని యువ ఆపద మిత్రులుగా ఇప్పుడు తీసుకుంటున్న శిక్షణ పరులకోసం.. అయినా మీరంతా ఎంతో సంతోషంగా ముందుకు రావడం చాలా మంచి పరిణామం అని అన్నారు. జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవడమే కాకుండా, అవసరంలో ఉన్నవారికి చేయూతనివ్వాలన్నారు. విపత్తుల సమయంలో సహచరులను ఎలా రక్షించాలో, పరిసర పరిస్థితులను ఎలా గమనించాలో ఈ శిక్షణ నేర్పుతుందని తెలిపారు. పరిసరాలపై అవగాహన ఉన్నప్పుడే ప్రమాద సమయంలో ప్రాణాలను కాపాడగలమని చెప్పారు. ఈ వారంపాటు శిక్షణలో నేర్చుకున్న నైపుణ్యాలను మరింత మందికి చేరవేయాలని యువకులను కోరారు. ఈ సందర్భంగా హైడ్రా కార్యకలాపాలపై విద్యార్థులు అడిగిన సందేహాలను అదనపు డైరెక్టర్ వర్ల పాపయ్య నివృత్తి చేయడంతో పాటు వారి అభిప్రాయాలను కూడా సేకరించారు. చెరువుల పునరుద్ధరణ, ప్రజా అవసరాల స్థలాలు, పార్కుల పరిరక్షణలో హైడ్రా చేస్తున్న కృషిని విద్యార్థులు ప్రశంసించారు. ఎన్‌డీఆర్‌ఎఫ్ ఇన్‌స్పెక్టర్ గౌరవ్, మై భారత్ అసిస్టెంట్ డైరెక్టర్ గంట రాజేష్, హైడ్రా ఆర్‌ఎఫ్‌ఓ జయప్రకాశ్, డీపీవోలు యజ్ఞ నారాయణ, గౌతమ్, ఏడీఎఫ్‌వో మోహనరావు, ఇన్‌స్పెక్టర్ షంషుద్దీన్, ఎన్‌డీఎంఏ కన్సల్టెంట్ డా. గౌతమ్ తదితరులు పాల్గొని యువ ఆపద మిత్ర వాలంటీర్లకు పలు సూచనలు చేశారు.

# పూర్వకాల స్మశానవాటికపై కన్నేసిన రెవెన్యూ అధికారులు?




**పూర్వీకుల నాటి స్మశాన వాటికను రెవెన్యూ అధికారులు గౌరవించలేదంటున్న వైనం**

**60 ఏళ్లుగా లెక్కకు రాని భూములపై కన్నేసిన రెవెన్యూ సిబ్బంది ?**

**కొత్త రాజకీయ అండదండలతోనే కబ్జాకు ప్రయత్నిస్తున్నారంటున్న ప్రజలు**




నవతరం,అశ్వారావుపేట : అత్త చచ్చిన ఆరు నెలలకు విత్తు గలగల మందన్నట్లు 60 ఏళ్ల తర్వాత రెవెన్యూ అధికారుల దృష్టికి వచ్చింది ఓ స్మశాన వాటిక స్థలం. అన్ని సంవత్సరాలు గడిచినా ఇప్పటివరకు అసలు రెవిన్యూలో ఏ రకమైన భూమిగా అది ఉందో పట్టించుకోని తీరు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలం, దొంతికుంట గ్రామంలో చోటుచేసుకుంది. టిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో ఉండగా, ఒక్కో గ్రామంలో వైకుంఠధామాలను ఏర్పాటు చేసింది. కానీ ఈ దొంతికుంట గ్రామం మాత్రం ఎలాంటి అభివృద్ధి పనులకు నోచుకోలేదనే చెప్పవచ్చు. ఎప్పుడో నందమూరి తారకరామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కట్టించిన పాడుబడిన ఇళ్లలో వీరు నివాసం చేస్తున్నారు. కొన్నేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారు. అవి కూడా శిధిలా వస్తులోనే ఉన్నాయి. ఇళ్ల సంగతి అలా ఉంటే, చనిపోయిన మనిషిని పాతి పెట్టడానికి కావచ్చు, కాల్చడానికి కావచ్చు తమ పూర్వీకుల కాలం నుండి ఆ గ్రామానికి తూర్పున ఉన్న కొద్దిపాటి స్థలాన్ని ఆ గ్రామ ప్రజలు ఉపయోగించుకుంటున్నారు. ఎన్నో ప్రభుత్వాలు మారినా, ఎవరు దృష్టికి రాని ఈ స్మశాన వాటిక స్థలం ప్రస్తుత ప్రభుత్వ కాలంలో రెవెన్యూ అధికారుల దృష్టికి రావడం గమనార్హం. అది ప్రభుత్వ స్థలం అంటూ రెవెన్యూ అధికారులు కబ్జా చేసే ప్రయత్నం చేశారని ఆ గ్రామ ప్రజలు తెలియజేస్తున్నారు. కొందరు రాజకీయ నాయకుల అండదండలతోనే ఈ తంతు మొత్తం కొనసాగుతుందని ప్రజలు అనుమాన పడుతున్నారు. అశ్వారావుపేట పట్టణంలో దొంతికుంట చెరువు మొదలుకొని అనేక ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి రిజిస్ట్రేషన్లు చేసుకున్న స్థలాలపై దృష్టి సాధించకపోగ, పట్టించుకోకుండా కొందరు రెవెన్యూ అధికారులు అడ్డదారుల్లో పరులకు పట్టం కట్టినట్లు కొందరు మేధావులు విశ్లేషకులు మాట్లాడుకో సాగారు. అలాంటిది దళిత వర్గానికి చెందిన గ్రామ ప్రజల అవసరాల కోసం ఉపయోగించే స్మశాన వాటికి పై కూడా రెవెన్యూ అధికారులు కన్నేయడంపై పలు అనుమానాలు ఉన్నట్లు ఆ గ్రామ ప్రజలు తెలియజేస్తున్నారు. మరి రెవెన్యూ అధికారులు అట్టి అంబేద్కర్ నగర్ కాలనీ (దొంతి కుంట) గ్రామంలో ఉన్న స్మశాన వాటికా స్థలాన్ని కబ్జా చేస్తున్నారా? కావాలనే పూర్వీకుల కాలంనాటి స్మశాన వాటికను ధ్వంసం చేయాలని చూస్తున్నారా? అనే అనుమానంతో పట్టణంలో పలువురూ మాట్లాడుకో సాగారు. ఇదే విషయంపై త్వరలో నవతరం పత్రికలో మరిన్ని విశేషాలు బట్టబయలు చేయబోతున్నాం.

# మండలిలో కవిత కంటతడి... తీవ్రంగా స్పందించిన గొంగిడి సునీత

**కవిత రాజీనామా చేసిన తర్వాత మండలికి వెళ్లి కంటతడి పెట్టారన్న సునీత**

**కవిత జైలుకు వెళితే విడిపించుకు రావడానికి హరీశ్ రావు ఎంతో కృషి చేశారని వెల్లడి**

**కవిత ఎవరో ఆడించినట్లు ఆడుతున్నారన్న సునీత**



తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన తర్వాత, ఇప్పుడు శాసనమండలికి వెళ్లి కంటతడి పెడుతున్నారని బీఆర్ఎస్ నాయకురాలు గొంగిడి సునీత విమర్శించారు. మద్యం కుంభకోణంలో కవిత జైలుకు వెళ్ళినప్పుడు ఆమెను విడిపించడానికి హరీశ్ రావు ఎంతో కృషి చేశారని ఆమె అన్నారు. కవిత కూర్చున్న కొమ్మను నరుక్కునే ప్రయత్నం చేశారని ధ్వజమెత్తారు. కవిత ఎవరో చెప్పినట్లు ఆడుతున్నారని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో మహిళా నేతలతో కలిసి ఆమె విలేకరులతో మాట్లాడారు. నిజామాబాద్‌లో ఎంపీ స్థానం నుంచి ఓడిపోతే కవిత బాధను చూడలేక కేసీఆర్ ఎమ్మెల్సీ పదవిని ఇచ్చారని అన్నారు. టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చడం ఇష్టం లేదన్న కవిత, తెలంగాణ జాగృతిని భారత జాగృతిగా ఎందుకు మార్చారో చెప్పాలని నిలదీశారు. పార్టీలో ప్రాధాన్యం లేకుండానే రెండుసార్లు ఎమ్మెల్సీ పదవి ఇచ్చారా అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమకారులను పార్టీ విస్మరించిందనేది అవాస్తవమని అన్నారు. అమరులను స్మరించుకోవడానికే అమరుల జ్యోతిని నిర్మించినట్లు తెలిపారు. కేసీఆర్‌ను విమర్శిస్తూ కవిత తన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆమె అన్నారు.

# తెలంగాణలో జనసేన కమిటీలన్నీ రద్దు

**ప్రస్తుత కమిటీలను రద్దు చేసినట్టు ప్రకటించిన రామ్ తాళ్లూరి**

**కొత్తగా అడ్‌హాక్ కమిటీల ఏర్పాటు**

**త్వరలోనే శాశ్వత కమిటీలను ఏర్పాటు చేయనున్న జనసేన**



తెలంగాణలో జనసేన పార్టీకి కొత్త ఊపిరి పోసేలా హైకమాండ్ కీలక నిర్ణయం తీసుకుంది. పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలోని జనసేన కమిటీలన్నిటినీ రద్దు చేస్తున్నట్టు పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి అధికారికంగా ప్రకటించారు. ముఖ్యంగా జీహెచ్ఎంసీ, వీరమహిళ, యువజన, విద్యార్థి విభాగాలకు చెందిన కమిటీలను పూర్తిగా తీసేసి, వాటి స్థానంలో తాత్కాలిక అడ్‌హాక్ కమిటీలను నియమించారు. ఈ అడ్‌హాక్ కమిటీలు మొత్తం 30 రోజుల పాటు పనిచేస్తాయి. ఈ కమిటీ సభ్యులు రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గం, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 300 వార్డులకు వెళ్లి విస్తృతంగా పర్యటిస్తారు. అక్కడ చురుకైన కార్యకర్తలను గుర్తించి, ప్రతి వార్డు నుంచి కనీసం ఐదుగురు సభ్యుల జాబితాను సిద్ధం చేసి పార్టీ కార్యాలయానికి సమర్పిస్తారు. ఈ నివేదికల ఆధారంగా త్వరలోనే కొత్త శాశ్వత కమిటీలను ప్రకటించి, పార్టీని సంస్థాగతంగా మరింత పటిష్ఠం చేయనున్నారు. ఈ పునర్వ్యవస్థీకరణతో తెలంగాణలో జనసేనకు కొత్త జోష్ వచ్చి, క్షేత్రస్థాయిలో బలమైన నాయకత్వం ఏర్పడుతుందని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. పవన్ నాయకత్వంలో పార్టీ మరింత చురుగ్గా ముందుకు సాగుతుందని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.

# 1/70 చట్టంకు తూట్లు యధావిధిగా అక్రమ నిర్మాణాలు

**1/70 చట్టం కాపాడాలంటే పి ఓ గారు రంగంలోకి దిగాలి**


**అల్లూరి జిల్లా హుకుంపేట ప్రధాన కేంద్రంలో అక్రమ కట్టడాలకు ప్రోత్సహిస్తూ 1/70 చట్టం వ్యతిరేకిస్తూ గిరిజ నేతరులకు కొమ్ముకాస్తున్నది అధికారులు**

నవతరం: హుకుంపేట(అల్లూరి జిల్లా) అనేచర్చనేడు తారా స్థాయికి చేరింది. ఇది కేవలం చర్చలు మాత్రమే కాదు నిజమనే అంటున్నారు....!..హెచ్చరిక బోర్డులువీళ్లే పెడతారు....!.. నిర్మాణాలు యధావిధిగా జరుగుతున్న సంబంధిత అధికారులు నిద్ర పోతుంటారు.ఇది హుకుంపేట మండల కేంద్రంలో 1/70 చట్టం కాపాడే అధికారుల తీరు. అసలు హుకుంపేట ప్రధాన కేంద్రం అక్రమ కట్టడాలు కడుతున్నారు అనేది పేపర్లో వస్తేనే తప్ప అధికారులు దీనిపై దృష్టి సారించరు అది కూడా హుకుంపేట అధికారులు ఎప్పుడూ దృష్టి సారించారు. పత్రికలు, మీడియాలో వచ్చిన కథనాలు జిల్లా అధికారులు చూసి వారు స్పందించి సంబంధిత అధికారులకు తెలియజేస్తే అప్పుడు వీళ్ళు పరుగులు పెడతారు. తక్షణమే హెచ్చరిక బోర్డులు పెట్టి మేము నిలిపివేసాము ఆదివాసీల హక్కులు చట్టాలు కాపాడము బాభుఅని ఫోటోలు తీసి పెడతారు. బోర్డులు పెట్టిన కొన్ని రోజుల తర్వాత యధావిధిగా నిర్మాణాలు జరుగుతాయి. జరగడం కాదు ఇప్పుడు మళ్ళీ ఎలా విధిగా నిర్మాణాలు జరుగుతున్నాయి మరిహెచ్చరిక బోర్టులు పెట్టినప్పటికీ కడుతున్నారంటే ఆదివాసీల హక్కులు చట్టాలు ఉల్లంఘించినట్లే ,మరోవైపు అధికారులు బోర్డులు పెట్టిన వాటిని తొలగించి నిర్మాణాలు చేపడుతున్నారంటే అది చట్ట వ్యతిరేకం మరి ఇన్ని చేస్తూ నగరం నడిబొడ్డున అక్కడ నిర్మాణాలు చేపడుతున్న అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. దీన్ని బట్టి చూస్తే సంబంధిత అధికారులే ఆదివాసులు హక్కులు,చట్టాలు తుంగ్గలో కి తొక్కుతున్నారు. అనేది నేరుగా కనిపిస్తుంది. సంబంధిత అధికారులు విధినిర్వహణలోఎంత నిర్లక్ష్య ధోరణిగా వ్యవహరిస్తూ ఉన్నారంటే సాక్షత్తు ఐటీడీఏ పీ ఓ అక్రమ నిర్మాణాలు తక్షణమే నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసిన తరుణంలో హెచ్చరిక బోర్డులు పెట్టిన యధావిధిగా నిర్మాణాలు జరుగుతున్నాయంటే అధికారులకు తెలియకుండా ఇది జరుగుతుందా అనేది వారి విధేయతకే వదిలేయాలి. హుకుంపేట ప్రధాన కేంద్రంలో అక్రమ నిర్మాణాలు పిఓ నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసిన యధావిధిగా నిర్మాణాలు జరుగుతున్న భవనాలు పై ఫోటోలు చూస్తే నేరుగా కనిపిస్తుంది ఈ అక్రమ నిర్మాణాలు సంబంధిత అధికారులు ఎలాగా గుర్తించరు చర్యలు తీసుకోరు కనుక ఇప్పటికైనా ఐటీడీఏ పీవో స్పందించి ఆదేశాలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటారా లేదా వేచి చూడాల్సిందే. ఒకవైతే వాస్తవం ఆదివాసీల హక్కులు చట్టాలుఉ



ల్లంగిస్తూ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని పలు పత్రికల్లో మీడియాలో కథనాలు రాగానే పిఓ స్పందించి హెచ్చరిక బోర్డులు కూడా పెట్టమని ఆదేశాలు జారీ చేయడం నిజంగా సంతోషకరమైన విషయం అనే చెప్పాలి. బాధాకరమైన విషయం ఏమిటంటే ఐఏఎస్ అధికారులు స్పందించి నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసిన యధావిధిగా నిర్మాణాలు జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమని చెప్పాలి. ఎట్టకేలకు ఆదివాసీల హక్కులు చట్టాలు గౌరవించిన పిఓ స్పందించి హెచ్చరిక బోర్డులు పెట్టించిన సంబంధిత అధికారులు ఆదివాసీల హక్కులు చట్టాలు తుంగ్గలోకి తొక్కుతున్నారు అనే కోణంపై హెచ్చరిక బోర్డులు పెట్టిన కడుతున్న వారిపై నిర్లక్ష్య ధోరణిగా వ్యవహరిస్తున్న అధికారులపై నేరుగా జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసేందుకు పలు గిరిజన సంఘాలు రంగం సిద్ధం చేశారు. అర్థం కాని విషయం ఏమిటంటే వన్ బై సెవెంటీ చట్టం కాపాడే విషయంలో అధికారులు ఎందుకింత నిర్లక్ష్య ధోరణిగా వ్యవహరిస్తున్నారు అనే దానిపై ఆదేశాలు జారీ చేసిన అధికారి దృష్టి సారించిచర్యలు తీసుకోకపోవడం నేడు చర్చా నీయసంగా మారింది. ఈ నైపరిక్షంలో సాక్షత్తు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ మరియు కలెక్టర్ అయినా జిల్లా కలెక్టర్ స్పందించి యదేచిగా ఇక్కడ జరుగుతున్న అక్రమ కట్టడాలు 1/70 ఆదివాసీల హక్కుల పరిరక్షణకు తగు చర్యలు తీసుకోవాలి. ఆశిద్దాం ఆదివాసీల హక్కుల కోసం ప్రభుత్వం న్యాయమైన నిర్ణయాలు తీసుకొని వారి హక్కుల సంరక్షస్తుందని.

# 40 ఏళ్ల వయసులో మళ్లీ తండ్రైన అంబటి రాయుడు.. కొడుకు పుట్టాడంటూ పోస్ట్



టీమిండియా మాజీ క్రికెటర్, తెలుగు తేజం అంబటి రాయుడు ఇంట సంబరాలు నెలకొన్నాయి. ఆయన మూడోసారి తండ్రయ్యాడు. రాయుడు అర్ధాంగి విద్య సోమవారం పండంటి మగబిడ్డకు జన్మనిచ్చారు. ఈ సంతోషకరమైన విషయాన్ని రాయుడు స్వయంగా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా అభిమానులతో పంచుకున్నాడు. తన భార్య, నవజాత శిశువుతో కలిసి ఉన్న ఫొటోను షేర్ చేస్తూ.. ఃమాకు అబ్బాయి పుట్టాడు.. దేవుడి ఆశీస్సులుః అంటూ క్యాప్షన్ ఇచ్చాడు. ఈ ఫొటో ప్రస్తుతం నెట్టింటఅబశ్రీశ్రీ వైరల్ అవుతోంది. అంబటి రాయుడు, విద్యలకు 2009లో వివాహం జరిగింది. 2020లో ఈ దంపతులకు మొదటి కుమార్తె వివియా జన్మించగా, 2023లో రెండో కుమార్తె పుట్టింది. ఇప్పుడు 40 ఏళ్ల వయసులో రాయుడు మూడో బిడ్డగా కుమారుడికి తండ్రయ్యాడు. ఈ వార్త తెలియగానే సహచర క్రికెటర్లు, మాజీ ఆటగాళ్లు, అభిమానులు సోషల్ మీడియా వేదికగా రాయుడు దంపతులకు అభినందనలు తెలియజేస్తున్నారు. 2023లో అన్ని ఫార్మాట్ల క్రికెట్‌కు వీడ్కోలు పలికిన రాయుడు, ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఆడాడు. రిటైర్మెంట్ తర్వాత రాజకీయాల్లోకి ప్రవేశించి, వైసీపీ, జనసేన పార్టీలలో కొద్దికాలం పాటు కొనసాగాడు. ప్రస్తుతం క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉంటూ, కామెంటేటర్‌గా కొత్త ఇన్నింగ్స్ ప్రారంభించాడు. అయితే, కామెంట్రీలో కొన్ని వివాదాస్పద వ్యాఖ్యలు చేసి రాయుడు వార్తల్లో నిలిచిన విషయం తెలిసిందే.

# ఇరాన్‌లో ఆర్థిక సంక్షభం... ట్రావెల్ అడ్వైజరీ జారీ చేసిన భారత్

**తదుపరి నోటీసు వచ్చే వరకు ఇరాన్‌కు అనవసర ప్రయాణాలు వద్దని సూచన**

**నిరసన జరిగే ప్రాంతాలకు దూరంగా ఉండాలన్న విదేశాంగ మంత్రిత్వ శాఖ**

**ఇరాన్‌లోని భారతీయ పౌరులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచన**

ఇరాన్ వెళ్లే భారతీయులకు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ట్రావెల్ అడ్వైజరీ జారీ చేసింది. తదుపరి నోటీసు వచ్చేవరకు భారతీయ పౌరులు ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్‌కు అనవసర ప్రయాణాలు చేయకుండా ఉండాలని సూచించింది. ప్రస్తుతం ఇరాన్‌లో ఉన్న భారతీయ పౌరులు, భారత సంతతికి చెందినవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపింది. ఇరాన్ తీవ్ర ఆర్థిక సంక్షభంలో కూరుకుపోయింది. దేశవ్యాప్తంగా నిరసనలు తీవ్రమవుతున్నాయి. నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో పాటు కరెన్సీ విలువ దారుణంగా పతనమైంది. నిరసనకారులు వీధుల్లోకి వచ్చి ఆందోళనలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో విదేశాంగ శాఖ ఈ అడ్వైజరీని జారీ చేసింది. తదుపరి నోటీసు ఇచ్చే వరకు ఇరాన్‌కు అనవసర ప్రయాణాలు చేయవద్దని సూచించింది. నిరసనలు జరిగే ప్రాంతాలకు దూరంగా ఉండాలని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ తెలిపారు. టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం వార్తలను, వెబ్‌సైట్‌ను, సోషల్ మీడియా హ్యాండిల్స్‌ను నిశితంగా పరిశీలించాలని అన్నారు. ఇరాన్‌లో నివసిస్తున్న భారతీయ పౌరులు భారత రాయబార కార్యాలయంలో తమ వివరాలు నమోదు చేసుకోని పక్షంలో వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు.

# సినిమా కాదది.. సంగీత సాగరం

# మాస్టారి జీవితసారం!

**(ఘంటసాల.. the great.. జీవిత చరిత్ర సినిమా ఈరోజు..4.1.26..విడుదల అవుతున్న సందర్భంగా ప్రత్యేక వ్యాసం)**

ఒక మహావ్యక్తి..చారిత్రక పురుషుడి జీవితాన్ని..గంధర్వ గాత్రాన్ని.. పదివేల పాటలతో కోట్లాది మంది శ్రోతల హృదయాల్లో చిరస్థాయిగా కొలువై ఉండిపోయిన విశిష్ట గాయకున్ని రెండున్నర గంటల సినిమాలో ఆవిష్కరించడం దుస్సాహసమే.ఒకరకంగా చెప్పాలంటే సూర్యుణ్ణి దివిటీ వెలుగులో చూపే ప్రయత్నమే.

అయితే ఆ మహాయజ్ఞాన్ని.. అసాధ్యమైన ఒక క్లిష్ట ప్రయోగాన్ని విజయనగరానికి చెందిన సి హెచ్ రామారావు.. ఫణి దంపతులు అత్యంత సాహసోపేతంగా పూర్తి చేశారు..మహాగాయకుడి పట్ల ఉండే అభిమానంతో.. గౌరవంతో...!

ఎన్టీఆర్..సావిత్రి.. ఈ ఇద్దరు మహా కళాకారుల జీవితాలపై తెలుగులో బయోపిక్లు వచ్చాయి.ఎన్టీఆర్ జీవిత కథను ఆయన కుమారుడు నందమూరి బాలకృష్ణ స్వయంగా నిర్మించి తండ్రి పాత్రను తానే పోషించి రెండు భాగాల్లో తీసారు..

కథనాయకుడు.. మహానాయకుడు పేరిట. ఆ సినిమాలు అంతగా ఆకట్టుకోకపోయినా బాలకృష్ణ అంతటి వ్యక్తి.. ఎన్టీఆర్ కుమారుడు.. పెద్ద హీరో నిర్మించారు గనక ఆ సినిమాలకి విడుదలకు ముందు పెద్ద ప్రచారం లభించింది..

ఇక సావిత్రి జీవిత కథ.. మహానటి పేరిట రూపొందిన సావిత్రి బయోపిక్ ప్రముఖ నిర్మాత అశ్వనీదత్ నిర్మించడం ఆ సినిమాకి ఒక స్థాయిని ఆపాదించడమే గాక ఉత్తమ తెలుగు చిత్రం అవార్డుతో పాటు సావిత్రి పాత్ర పోషించిన కీర్తి సురేష్ కి జాతీయస్థాయి ఉత్తమ నటి పురస్కారాన్ని తెచ్చిపెట్టింది..ఇది పూర్తిగా కమర్షియల్ విలువలతో రూపొందించిన సినిమా గనుక నిర్మాత భారీ స్థాయిలో ఖర్చు పెట్టారు.. అంతకంటే భారీ లెవెల్లో లాభాలు తెచ్చుకుంది.

ఇప్పుడు విషయానికి వస్తే.. ఘంటసాల వెంకటేశ్వర రావు.. పదివేల పాటలు.. వాటిలో అపూర్వమైన మధుర గీతాలు..శ్రోతలను వేరే లోకాల్లోకి తోడ్కొనిపోయే భక్తి గీతాలు..గుండెల్ని పిండేసే విషాద గేయాలు..నవ్వుల నజరానాలు..కవ్వాలీలు.. డ్యూయెట్లు.. టీజింగ్ సాంగ్స్.. అనితరసాధ్యమైన పద్యాలు.. చెప్పుకుంటూ పోతే ఆయన గానమే ఒక చరిత్ర.. గాత్రమే ఒక లీల.. సంగీతం పెద్ద విశేషం.. కీర్తి అశేషం..!

**అక్కడితో అయిపోయిందా..**

ఇంత చరిత్ర.. అంతమే ఉండని కథ..పురాణం..

మహానటులుగా నాడు..నేడు..ఏనాడు వెలిగిపోయే నందమూరి తారకరామారావు.. అక్కినేని నాగేశ్వరరావు.. ఈ ఇద్దరు నాయకులు తెలుగుచిత్ర పరిశ్రమకు రెండు కళ్ళయితే ఘంటసాల మాస్టారు ఆ ఇద్దరికి గుండెకాయ.

ఆ నాయక ద్వయం పోషించిన ఎన్నో గొప్ప పాత్రలకు తన గొంతుతో చిరస్మరణీయత ఆపాదించి పెట్టిన గంధర్వ గాత్రం ఘంటసాల వెంకటేశ్వర రావుది ..ఘంటసాల పాడిన శివశంకరీ ..

అమ్మా అని పిలిచిన ఆలకించవేమమ్మ..ఆవేదన తీరు రోజు ఈ జన్మకు రాదా.. ఇలాంటి పాటలు ఎన్ని రామారావు పోషించిన పాత్రలకు జీవం పోసాయో.. అలాగే జగమే మాయ..బ్రతుకే మాయ..వేదాలలో సారమింతేనయా..

**మనసున మనసై..**

**మనసు గతి ఇంతే..**

ఈ గొప్ప పాటలు పుట్టి ఉండేవా..ఆ పాటల ద్వారా అక్కినేనికి అంతటి స్టార్ డం వచ్చి ఉండేదా.. అంతేనా ..శోభన్ బాబు.. కృష్ణ..జగ్గయ్య.. కాంతారావు..హరనాథ్.. గుమ్మడి..యస్వీఆర్.. రేలంగి..ఇంకా ఎందరో.. మాస్టారు స్వరదానం చెయ్యనిది ఎవరికి.. చెప్పుకుంటూపోతే అది తెలుగు సినిమా చరిత్ర..

**తెలుగు పాట మనుగడ..**

**తెలుగు సంగీత ప్రస్థానం..**


ఇదంతా ఘంటసాల స్వస్థానం..తెలుగు చలనచిత్ర పరిశ్రమ పూర్తిగా ఆయన సంస్థానం..!

మరి అలాంటి ఘంటసాల మాస్టారి జీవితంపై సినిమా తియ్యాలన్న ఆలోచన ఇంతవరకు సినిమా పెద్దలు ఎవరైనా చేశారా.. అసలు ఆ ఆలోచనే ఎవరికీ రాలేదా..

ఘంటసాల కథలో కష్టం ఉంది.. కృషి ఉంది.. సాధన ఉంది.. పంతం ఉంది.. పట్టుదల ఉంది.. మానవత ఉంది.. దయ ఉంది..కరుణ ఉంది.. దేశభక్తి ఉంది.. స్వతంత్ర పోరాటం ఉంది.. అవమానం ఉంది.. ఆవేదన ఉంది..

లవ్ స్టోరీ..లు కూడా ఉన్నాయండోయ్.. హిట్లు ఫ్లాపులు...నిర్మాణాలు.. మహనీయుల ప్రమేయాలు.. దానాలు.. ధర్మాలు.. ధర్నాలు.. పరాకాష్టగా నభూతో నభవిష్యత్ అనే పాటలు..

తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన గాయకుడిగా పట్టాభిషేకం..




అంతకు ముందు అదే తిరుమల ఆలయంలో దర్శనం నిరాకరించిన సందర్భాలు.. మాస్టారి లోని సంస్కర్త..త్యాగ బుద్ధి.. ఆదరణ.. సంస్కరణ..సంస్కారం..పరాకాష్టగా..పతాక శీర్షికగా భగవద్గీత ఉంది.

ఇంకేం అంశాలు కావాలి.. అన్ని హంగులూ ఉన్న గొప్ప కథ ఘంటసాల జీవితం.

అయినా సినిమా పెద్దలు ఎవరి దృష్టి ఘంటసాల బయోపిక్ పై పడలేదు..చివరకు మాస్టారి వీరాభిమాని..ఆయన సంగీతానికి ఊపిరి పోసిన విజయనగరం వాస్తవ్యునికి ఆ గంధర్వ గాయకుని జీవిత చరిత్రను తెరస్థం చేసే మహద్భాగ్యం లభించింది.. ఘంటసాల కృపాకటాక్షంతో..

పూర్వజన్మ సుకృత ఫలంగా..

ఆలోచనైతే వచ్చింది.. ఆపై కథ సిద్ధమైంది.. లోకేషన్లు ఉన్నాయి.. వనరులు..ఎక్కడివి.. ఎన్ని బాధలు పడ్డారో.. ఎన్నెన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నారో..ఎందరిని కలిసారో..ఎన్ని మాట్లాడారో..

ఇన్ని తిప్పలు పడ్డారో.. అయితే ఏ దశలోనూ సంకల్పం సడలిపోనివ్వలేదు.. మొదలు పెట్టారు..తీసారు.. ఆపారు.. కొనసాగించారు.. మొత్తానికి పూర్తి చేసారు.

ఈ సినిమా ఘంటసాల జీవిత సమగ్రం అనలేము గాని.. సాంకేతికంగా మహానటి..కథనాయకుడు.. మహానాయకుడు స్థాయి విలువలు లేకపోయినప్పటికి.. మాస్టారి జీవితాన్ని.. సంగీతం నేర్చుకోడానికి ఆయన పడిన శ్రమను..ఎదుర్కొన్న కష్టాలను.. అవమానాలను.. గాయకుడిగా ఆయన చూసిన పరీక్షలను.. అధిరోహించిన శిఖరాలను ..అన్నిటినీ సుస్పష్టంగా ఆవిష్కరించింది. అంతే గాక వెంకటేశ్వర రావు అనే వ్యక్తి లోని దేశభక్తున్ని.. దాతను.. భగవద్గీత రూపకల్పన కోసం ఆయనలో చోటు చేసుకున్న మధనాన్ని.. క్షిణిస్తున్న ఆరోగ్యాన్ని అధిగమించి..మరణాన్ని కూడా సంకల్పబలంతో.. మనో నిబ్బరంతో.. దృఢచిత్తంతో ఎలా వాయిదా వేసిందీ అన్నీ చక్కగా చూపించారు దర్శకుడు..ఒకరకంగా చెప్పాలంటే ఇది సినిమా కాదు..కళ్ళెదుట కదలాడే ఘంటసాల జీవితం.

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నట్టు ఘంటసాల సినిమాని ప్రతి ఒక్కరూ చూడాలి..హీరోలతో సమానంగా క్రేజ్..ఎన్నో సినిమాల విజయాల్లో కీలక పాత్ర పోషించిన ఘంటసాల జీవిత కథ గాయకులకే కాదు.. అందరికీ స్ఫూర్తిదాయకం..!

**ఘంటసాల కథ..జగదేకవీరుని కథ..**

**మహాకవి కాళిదాసు చరిత..**

**దేవదాసు విషాద ప్రేమ.. ప్రేమనగర్ ఉన్నతి..**

**దసరాబుల్లోడి హుషారు..భీముడి రోషం..**

**అర్జునుడి ప్రణయం.. రాముని ఆర్ధ్రత..**

**తుకారాం భక్తి..**

**తోటరాముడి ప్రేమ.. అంజిగాడి అల్లరి..**

**తెనాలి రామలింగడి అలరింపు..**

**మొత్తంగా తెలుగు సినిమా**

**లయ.. స్వరం.. సంబరం.. హిమ శిఖరం..!**

ఈ సినిమా ఔన్నత్యాన్ని.. నిర్మించడం వెనక గల కష్టాన్ని..లక్ష్యాన్ని.. విలువను ప్రభుత్వం గుర్తించి ఈ సినిమాను అన్ని రకాలుగా ప్రోత్సహించి ఘంటసాలకు తెలుగు జాతి రుణాన్ని తెలుగు ప్రజలందరి తరపున తీర్చే విధంగా చర్యలు తీసుకోవాలి.!

:::ఎలిశెట్టి సురేష్ కుమార్
జర్నలిస్ట్..విజయనగరం
9948546286, 7995666286

# అక్రమ నిర్మాణాలపై చర్యలేవి?

**జగద్గిరిగుట్ట లో జోరుగా రూపొందుకుంటున్న అక్రమ నిర్మాణాలు**

**చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు**

**జోనల్ కమిషనర్ కల్పించుకుని చర్యలు తీసుకుంటే బాగుంటుంది**




కుత్బుల్లాపూర్, నవతరం: గాజులరామారం సర్కిల్లో రోజురోజుకు బహులంతస్తుల అక్రమ నిర్మాణాలు పేరుకుపోతున్నాయి. సామాజిక కార్యకర్తలు ఫిర్యాదులు చేసిన చర్యలు మాత్రం శూన్యంగానే మిగిలిపోతున్నాయి. మైసమ్మ నగర్ రోడ్ నెంబర్ 3లో వెలసిన ఐదు అంతస్తుల అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవడంలో వెనుకడుగు వేస్తున్నారు టౌన్ ప్లానింగ్ అధికారులు. వార్తాపత్రికల్లో కథనాలు వెలువడిన కూడా తమకేమీ పట్టనట్టు వ్యవహరించడంలో మతలభేందని ప్రశ్నిస్తున్నారు స్థానిక ప్రజలు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి బిల్డింగ్ మెటీరియల్ వేసినా కూడా శ్రీ వెంకటేశ్వర ఆలయం అధికారులు సైతం మద్దు నిద్రలో ఉన్నట్టు తెలుస్తుంది. స్థానిక టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారి ఎన్ని వార్తలు వచ్చిన స్పందించకుండా తనదైన శైలిలో వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపణలు కోకొల్లలు. అక్రమ వసూళ్లకు అలవాటు పడిన సంబంధిత అధికారులు కేవలం నోటీసులతో సరిపెడుతున్నారు. సామాజిక కార్యకర్తల ఫిర్యాదులకు స్పందించకుండా తమదైన శైలిలో వసూళ్లకు పాల్పడుతూ తమ విధులను మరిచిపోతున్నారు. ప్రజావాణి ఫిర్యాదులకు సైతం స్పందించని అధికారులు ప్రజావాణి ఎందుకు ఏర్పాటు చేస్తున్నారంటూ మండిపడుతున్నారు సామాజిక కార్యకర్తలు. ఇకనైనా మైసమ్మ నగర్ లో వెలసిన 5 అంతస్తుల ఈ అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకుని, అక్రమ అక్రమ నిర్మాణదారుడుపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



5 నవతరం

కుత్బుల్లాపూర్

జోనల్ కమిషనర్ పరిధిలో అక్రమ నిర్మాణాలు

గాజులరామారంలో

అంతులేని అక్రమ నిర్మాణాలు












# అనసూయ త్రీసమ్ రొమాంటిక్ సాంగ్!?

ఒక్కసారిగా అనసూయ మళ్ళీ హాట్ టాపిక్ అయింది. అందుకు ప్రధాన కారణం ఓ వీడియో సాంగ్. ప్రభుదేవా, రాయ్ లక్ష్మీ, అనసూయ భరద్వాజ్ ముఖ్య పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'వోల్ఫ్' మళ్లీ వార్తల్లో నిలిచింది. 2023 ఆగస్టులో టీజర్‌ను విడుదల చేసిన ఈ చిత్ర బృందం, ఇన్నాళ్ల విరామం తర్వాత తాజాగా ఓ కొత్త అప్డేట్ ఇచ్చింది. తాజాగా విడుదలైన "సాసా సాసా" అనే తమిళ లిరికల్ వీడియో సాంగ్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.ఈ పాటలో ప్రభుదేవా తన సొగసైన డ్యాన్స్ మూవ్స్‌తో ఆకట్టుకుంటూ కనిపిస్తారు. ఓ ఇంట్లో ఒంటరిగా ఉన్న హీరో జీవితంలో ముగ్గురు అందమైన యువతులు ఒక్కొక్కరిగా ప్రవేశించడం, వారంతా చాటుగా మొబైల్‌లో వీడియోలు తీయడం, హీరోను ఆటపట్టించడం వంటి రొమాంటిక్ సన్నివేశాల మధ్య ఈ పాట సాగుతుంది. మెలోడీకి తోడు స్టైలిష్ విజువల్స్, ప్రభుదేవా ఎనర్జిటిక్ డ్యాన్స్ ఫ్యాన్స్‌కి స్పెషల్ ట్రీట్‌గా మారాయి. ఇప్పటికే ఈ త్రీసమ్ రొమాంటిక్ సాంగ్ యువతలో విపరీతంగా వైరల్ అవుతోంది. ప్రెజెంటేషన్‌లో ఉన్న క్లాస్ టచ్, సంగీతంలో ఉన్న మోడర్న్ బీట్‌లు ప్రేక్షకులను ఆకర్షిస్తున్నాయి. అయితే అనసూయ భరద్వాజ్ ఇలాంటి సాంగ్‌లో నటించడం కొంతమందిని ఆశ్చర్యపరిచింది. ఆమె ఓ తాంత్రికురాలి పాత్రలో కనిపించబోతున్నారని, ఆ రోల్ హర్రర్%-%రోమాన్స్ మిక్స్‌గా ఉంటుందని సమాచారం. అయినా, నెటిజన్లు "ఇలాంటి పాత్రలో అనసూయ ఎందుకు నటించింది?" అంటూ సోషల్ మీడియాలో విభిన్న కామెంట్లు చేస్తున్నారు. కొంతమంది ఆమెపై వ్యంగ్యంగా ట్వీట్లు చేస్తుండగా, మరికొందరు మాత్రం ఆమె కొత్త ప్రయోగాన్ని మెచ్చుకుంటున్నారు. ఏదేమైనా, "సాసా సాసా" పాటతో ఈ సినిమా మీద మళ్లీ చర్చ మొదలైంది.వినూ వెంకటేష్ దర్శకత్వంలో రూపొందిన 'వోల్ఫ్' చిత్రం ప్రభుదేవా కెరీర్‌లో 60వ సినిమాగా నిలవబోతోంది. సందేశ్ నాగరాజు, సందేశ్ ఎన్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రం త్వరలోనే తమిళంతో పాటు తెలుగు మరియు ఇతర భాషల్లో విడుదల కానుంది.





# ఏకే 64లో లారెన్స్, విజయ్ సేతుపతి?


తమిళ స్టార్ హీరో అజిత్ కుమార్ నటిస్తున్న తాజా యాక్షన్ చిత్రం 'ఏకే 64' గురించి మరో కీలక అప్డేట్ బయటకు వచ్చింది. ఆదిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో రూపొందుతున్నఈ పాన్ ఇండియా భారీ ప్రాజెక్ట్ కోసం గణనీయమైన బడ్జెట్‌ను కేటాయించినట్టు తెలిసింది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో అజిత్‌తో పాటు మరో ఇద్దరు స్టార్ హీరోలు కూడా కీలక పాత్రల్లో నటించబోతున్నారు.వారు విజయ్ సేతుపతి,రాఘవ లారెన్స్. అయితే వీరిద్దరూ ప్రతినాయకులుగా నటిస్తున్నారా? లేక అజిత్‌కు అండగా నిలిచే శక్తివంతమైన పాత్రల్లో వస్తారా?అన్నది చిత్రయూనిట్ ఇంకా వెల్లడించలేదు. కానీ ఇండస్ట్రీ వర్గాల మాటల ప్రకారం, వీరి రోల్స్ మల్టీ-డైమెన్షనల్‌గా ఉండనున్నాయని,కేవలం ప్రతినాయక పాత్రలుగా మాత్రమే కాకుండా కథలో ప్రధాన మలుపులకు కారణమవుతారని సమాచారం. ఇటీవల 'వాలిమై', 'వీర్‌మా', 'తునివు', 'గుడ్ బ్యాడ్ అగ్లీ' వంటి సినిమాలతో వరుస హిట్లు అందుకున్న అజిత్ ఈసారి మరింత స్టైలిష్, మాస్, అలాగే ఎమోషన్ కలగలిపిన పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామాను ఎంచుకున్నారని తెలుస్తోంది. జనవరిలో ఈ సినిమా సంబంధించిన పూర్తి వివరాలను అధికారికంగా ప్రకటిస్తామని అజిత్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ సినిమాకి దేశంలోనే అగ్రశ్రేణి టెక్నీషియన్లు, యాక్షన్ మాస్టర్లు, డీఓపీ లు కలిసి పనిచేస్తున్నట్టు సమాచారం. అలాగే ఈ ప్రాజెక్ట్ కోసం అజిత్ తన కెరీర్‌లోనే అత్యధిక పారితోషికం తీసుకుంటున్నారని కోలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇక రాఘవ లారెన్స్ ప్రస్తుతం 'కాంచన 4' షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. పూజా హెగ్డే, నోరా ఫతేహి కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ ప్రాజెక్ట్ ఇప్పటికే పాజిటివ్ టాక్‌ను సంపాదించుకుంది. మరోవైపు విజయ్ సేతుపతి బాలీవుడ్, కోలీవుడ్, టాలీవుడ్ ఇండస్ట్రీలలో వరుస సినిమాలతో శరవేగంగా దూసుకెళ్తున్నారు. 'ఏకే 64' లో అజిత్, విజయ్ సేతుపతి, రాఘవ లారెన్స్ ఒకే తెరపై కనిపిస్తే.. అది కేవలం కోలీవుడ్‌కే కాదు, పాన్ ఇండియా స్థాయిలోనే అత్యంత భారీ, క్రేజీ కాంబినేషన్ గా నిలుస్తుందని సినీ విశ్లేషకుల అభిప్రాయం.

# ఈషా విజయాన్ని అడ్డుకోలేరు: వంశీ నందిపాటి



"ఈషా' చిత్రానికి హైదరాబాద్‌లో 26 ప్రీమియర్స్ వేస్తే హౌస్‌ఫుల్ అయ్యాయి. మంచి ఓపెనింగ్స్ వచ్చాయి. మౌత్ టాక్ బాగుంది. వసూళ్లు బాగున్నాయి. అయితే మా సినిమాని కొందరు టార్గెట్ చేసి, పెయిడ్ క్యాంపెయినింగ్ చేస్తున్నారు. ఒక మంచి సినిమా మీద ఇలా జరగడం దారుణం. ఎవరు ఎన్ని చేసినా మా సినిమా విజయాన్ని అడ్డుకోలేరు" అని వంశీ నందిపాటి పేర్కొన్నారు. త్రిగుణ్, అఖిల్‌రాజ్ హీరోలుగా, హెబ్బా పటేల్, సిరి హనుమంతు హీరోయిన్లుగా నటించిన చిత్రం 'ఈషా'. శ్రీనివాస్ మన్నె దర్శకత్వంలో కేఎల్ దామోదర ప్రసాద్ సమర్పణలో హేమ వెంకటేశ్వరరావు నిర్మించిన ఈ సినిమాని వంశీ నందిపాటి, బన్నీ వాసు గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా దామోదర ప్రసాద్ మాట్లాడుతూ%-%"పాజిటివ్ రెస్పాన్స్ వస్తున్న మా సినిమాని కావాలని బ్యాడ్ చేయడం మంచిది కాదు. నా మూవీని డ్యామేజ్ చేసిన ఎవర్నీ వదలను" అన్నారు. "మా చిత్రానికి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది. అయితే సోషల్ మీడియాలో టార్గెట్ చేసి సినిమాను బ్యాడ్ చేస్తున్నారు" అన్నారు బన్నీ వాసు. నిర్మాత హేమ వెంకటేశ్వరరావు మాట్లాడారు.

# బిగ్‌బాస్ ఇనయ థ్రిల్లర్ మూవీ.. సెన్సార్ పూర్తి..!



హర్ష గంగవరపు, ఇనయ సుల్తానా, అనురూప్, లతా రెడ్డి నటించిన థ్రిల్లర్ మూవీ మదం. ఈ చిత్రానికి వంశీ మల్లా దర్శకత్వం వహించారు. ఏకైవా హోమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ పతాకంపై సూర్య దేవర రవీంద్ర నాథ్, రమేష్ బాబు కోయ నిర్మించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన ఈ సినిమా జనవరి 1న థియేటర్లలో సందడి చేయనుంది. ఈ చిత్రం తాజాగా సెన్సార్ పూర్తి చేసుకుంది. ఈ మూవీ ఏ సర్టిఫికేట్ మంజూరు చేసింది సెన్సార్ బోర్డ్. కాగా.. ఈ సినిమాకు కథ, సంభాషణలను రమేష్ బాబు కోయ అందించారు. ఈగల్ ఫేమ్ దేవ్‌జాండ్ సంగీతం అందించారు.



# తారక్ లో మార్పు సినిమా కోసమేనా?

గతకొన్ని రోజులుగా టాలీవుడ్ స్టార్ హీరో ఎన్టీఆర్ అభిమానులు సోషల్ మీడియాలో చర్చల్లో మునిగిపోయారు. దానికి ప్రధాన కారణం ఆయన కొత్త లుక్! ఇటీవల తారక్ హాజరైన కొన్ని ఈవెంట్లలో ఆయన లుక్స్ వైరల్ అయ్యాయి. అందులో ఆయన చాలా సన్నగా కనిపించారు. దీనిని చూసి ఫ్యాన్స్? ఆశ్చర్యపోతూనే కొంత ఆందోళన కూడా వ్యక్తం చేశారు. చాలామంది సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో "ఎందుకు తారక్ ఇంత లీన్‌గా కనిపిస్తున్నారు?" "ఈ మార్పు సినిమా కోసమేనా?" అంటూ కామెంట్లు చేస్తున్నారు.ప్రస్తుతం తారక్ ప్రశాంత్?నీల్?తో ఓ సినిమా చేస్తున్నారు. ఈ సినిమా కోసం లుక్ మార్చుకుంటున్నారు. ఇందులో తారక్ లుక్‌పై ప్రశాంత్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. తాజాగా అదిరే అప్డేట్ ఇచ్చారు. తారక్ లుక్?ను దగ్గరుండి డిజైన్ చేయించుకుంటున్నారు. దీనికి సంబంధించిన ఓ ఫొటోను సోషల్ మీడియాలో రిలీజ్ చేశారు. ఇందులో ప్రశాంత్ పర్యవేక్షనలో డిజైనర్ తారక్ లుక్?ను ట్రిమ్ చేస్తున్నారు. అలాగే త్వరలోనే ఇంకో షెడ్యూల్ షురూ కానున్నట్లు చెప్పారు. ఎన్టీఆర్ ఈ సినిమాలో మునుపెన్నడూ చూడని కొత్త పాత్రలో కనిపించనున్నారని సమాచారం. అతని స్టైలింగ్, బాడీ ట్రాన్స్‌ఫార్మేషన్ ఈ సినిమాకే పరిమితమని టీమ్ చెబుతోంది. అభిమానులు కూడా ఇప్పుడు ఈ కొత్త లుక్ వెనక దాగి ఉన్న సర్‌ప్రైజ్ ఏమిటో తెలుసుకోవాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

Navataram Telugu Daily Owned and Published by Sirigiri Varadaraju, RNI No: APTEL/2018/76747,
Dr. Narsimlu Yellampally - Bureau Chief, Telangana, 9618907705, email: pressmanbharat@gmail.com, Telangana State
Corporate Office: Plot No. A/9, Phase -1, Alwyn Colony, Kukatpally, Hyderabad - 72, Telangana, India. website: https://navatharam.com